



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 116 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 18 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


అమరావతిపై విషం చిమ్మేలా

## జగన్ మాట్లాడుతున్నారు

మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల వైకాపాకి గౌరవం లేదని మంత్రి పార్థసారథి అన్నారు. అమరావతిపై విషం చిమ్మేలా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైకాపా నాయకులకు ప్రజలు, రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలని సవాల్ చేశారు. మూడు రాజధానుల పేరుతో జగన్ ఐదేళ్లపాటు కాలయాపన చేసి, ఒక్క రాజధాని కూడా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిన తుగ్లక్ పాలనను ప్రజలు చూశారన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి గురైన వైకాపాకి అమరావతి పాపమే శాపమై కేవలం 11 సీట్లకే పరిమితం అయిందని ఆక్షేపించారు. నది ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్ రెడ్డికి.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ఒకప్పుడు సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు, ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్ది మిగతా .. 2లో..



ప్రాధాన్యతల వారీగా సాగునీటి ప్రాజెక్టుల

# నిర్మాణం

- ఈ ఏడాదిలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పూర్తి
- త్వరలో వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా..
- పూర్వోదయ స్కీం అమలుపై మరింత శ్రద్ధ
- పీపీపీలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల సమగ్ర జాబితా సిద్ధం చేయండి
- దావోస్ వెళ్లే ముందు వివిధ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పర్యటన నుంచి తిరిగి రాగానే నివేదికలను సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతల వారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత ఏడాది హంద్రీ-నీవా కాల్వ వెడల్పు పనులకు గడువు నిర్దేశించుకుని పూర్తి చేశామని... అలాగే పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించామని గుర్తు చేశారు. అదే తరహాలో 2026 ఏడాదిలో వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో మిగతా .. 2లో..

## రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు

23వ తేదీన భారత్‌కు తిరిగి రానున్న ముఖ్యమంత్రి

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ మిగతా .. 2లో..



మద్యం కేసులో విజయసాయిరెడ్డికి

## ఈడీ నోటీసులు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న విచారణకు హాజరు కావాలని మిగతా .. 2లో..

బెంగాల్‌కు చొరబాట్లే

# అసలు సవాల్

ప్రధాని నరేంద్ర మోదీ



విశ్వం వాయిస్ న్యూస్ : ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో భాగంగా ప్రధాని మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజలు ముఖ్యంగా జెన్-జీ కూడా భాజపా అభివృద్ధి నమూనాను విశ్వసిస్తున్నారని అన్నారు. మాల్దా సభలో ప్రసంగించిన ఆయన.. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో మిగతా .. 2లో..

ధర్మవరంలో పర్యావరణ హరిత ఉద్యమానికి

## శ్రీకారం చుట్టనున్న మంత్రి సత్య కుమార్

ఏక్ పెడ్ మా కే నామ్ స్ఫూర్తితో ధర్మవరంలో వృక్షారోపణ చేయనున్న మంత్రి

హరిత ధర్మవరం - స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా 10,000 చెట్ల నాటే వృక్షారోపణ కార్యక్రమం

రాబోయే తరాల కోసం నేటి తరమే చెట్లు నాటాలి : మంత్రి ప్రకటన



ధర్మవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ధర్మవరం పట్టణం ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో ఆదివారం హరిత ధర్మవరం - స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 చెట్లను నాటే మహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రారంభించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రేరణతో దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాముల్ని చేసే ఉద్దేశంతో ప్రారంభించిన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమ స్ఫూర్తితో, అదే భావజాలాన్ని ధర్మవరం నియోజకవర్గంలో విస్తృతంగా అమలు చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మిగతా .. 2లో..

సంక్రాంతి రద్దీ నివారణకు

## వాహనాల దారి మళ్లింపు



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ మిగతా .. 2లో..

19న ఏప్రిల్ నెల

## శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల



తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ : భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవ) టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు మిగతా .. 2లో..

నా బంగ్లాను కూల్చిన వారిని

## ప్రజలు వెళ్లగొట్టారు

కంగనా రనౌత్



విశ్వం వాయిస్ న్యూస్ : మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. ముఖ్యంగా బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌లో అతిపెద్ద పార్టీగా అవతరించింది. దీనిపై భాజపా ఎంపీ, నటి కంగనా రనౌత్ ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గతంలో ముంబయిలోని ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తుచేసుకుంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. "బీఎంసీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడం చాలా గొప్ప విషయం. గతంలో నన్ను (ఆఫీసు కూల్చివేతను ఉద్దేశిస్తూ) వేధించిన వారిని, నా బంగ్లాను కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని నన్ను బెదిరించిన వారిని... ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది. మహిళలపై ద్వేషభావం ఉన్న బంధుప్రీతి మాఫియాకు ప్రజలు సరైన చోటు చూపించారు" అని కంగనా రనౌత్ దుయ్యబట్టారు. 2020లో ముంబయిలోని బాంద్రాలో గల కంగనా రనౌత్ మిగతా .. 2లో..

## ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రతిష్టాత్మక అవార్డు..



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రతిష్టాత్మక 'గవర్నెన్స్ నౌ- 6వ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సమ్మిట్'లో అవార్డు రావడం గర్వకారణమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది.. ప్రయాణికులకు అంకిత భావంతో సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రయాణికులకు ముందస్తు సమాచారం అందించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడిందన్నారు. డిజిటల్ సాంకేతికతను ప్రజాసేవకు వినియోగించిన ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందని అన్నారు. ప్రధాన బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ అమలు ప్రశంసనీయమన్నారు. అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు మంత్రి అభినందనలు తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకుని సీఎం చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఆర్టీసీ ముందడుగు వేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. 2025 ఏడాదికి గాను ఏపీఎస్‌ఆర్టీసీ ఈ అవార్డుకు ఎంపికైంది. అన్ని ప్రధాన బస్ స్టేషన్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అమలు చేస్తున్నందుకు అవార్డు సాధించింది. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు దిల్లీలో అవార్డు తీసుకున్నారు.

## కారుతో ఢీకొట్టి..

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య



ఢాకా, విశ్వం వాయిస్ న్యూస్ : బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం మరో హిందువును అక్కడి వ్యక్తి కారుతో ఢీకొట్టి హత్య చేసినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం.. రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ మిగతా .. 2లో..

జంట నగరాల అస్తిత్వం

## దెబ్బతీస్తే ఉపేక్షించం..

మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం బీఆర్ఎస్ ర్యాలీకి సిద్ధమైంది. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. మాజీ మంత్రి తలసాని ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ శాంతి ర్యాలీకి నేతలు బయలుదేరారు. అయితే.. తమను పోలీసులు అడ్డుకున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. "జంట నగరాల అస్తిత్వం దెబ్బతీస్తే ఉపేక్షించం. ప్రజలకు నిరసన హక్కు లేకుండా చేశారు. ప్రజల దీవెనలతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. తుగ్లక్ పనులు చేస్తోంది" అని కేటీఆర్ అన్నారు. కోర్టు నుంచి అనుమతి తీసుకుని మళ్లీ ర్యాలీ నిర్వహిస్తామని ఆ పార్టీ నేత తలసాని అన్నారు. తాము నిర్వహిస్తున్నది శాంతియుతమైన ర్యాలీ అని.. అందరినీ ఆహ్వానించినట్లు తెలిపారు. ర్యాలీని అడ్డుకోవడం ప్రభుత్వానికి మంచిది కాదని మండిపడ్డారు.

## రిపబ్లిక్ డే అలర్ట్..

ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు



దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఈ ఏడాది గణతంత్ర వేడుకలను లక్ష్యంగా చేసుకొని దిల్లీలో దాడులకు ఉగ్ర సంస్థలు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్ర సంస్థలు రిపబ్లిక్ డే రోజున దిల్లీ సహా దేశంలోని ప్రముఖ నగరాల్లో దాడులకు ప్రయత్నించవచ్చని తెలిపాయి. దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు ఖలిస్థానీ, ఇతర రాడికల్ హ్యాండ్లర్లు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నాయి. హరియాణా, పంజాబ్, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో మిగతా .. 2లో..

## ఎటూ చూసినా ఆందోళనలే..

ఇరాన్ పరిస్థితులను వివరించిన భారతీయులు

విశ్వం వాయిస్ న్యూస్ : ఇరాన్‌లో పరిస్థితులు క్షీణించడంతో అక్కడ చిక్కుకున్న భారతీయులను విదేశాంగ శాఖ సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చింది. తొలివిడతలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి తర్వాత పలువురు భారతీయులు దిల్లీకి చేరుకున్నారు. అనంతరం వారు ఇరాన్‌లో పరిస్థితుల గురించి మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌లో ఎక్కడ చూసినా ఆందోళనకారులే ఉన్నారని.. ఇంటి నుంచి బయటకు వచ్చే పరిస్థితులే లేవన్నారు. వీధుల్లో నిరసనకారుల మృతదేహాలు, ప్రజల హాహాకారాలతో పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. ఇంటర్నెట్ సదుపాయం నిలిపివేయడంతో తమ పరిస్థితిని కుటుంబ సభ్యులకు వివరించే అవకాశం లేక తీవ్ర భయాందోళనకు గురయ్యామన్నారు. విదేశాంగశాఖ అధికారులను సంప్రదించడానికి కూడా మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# ప్రాధాన్యతల వారీగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

సీఎం సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన కీలక ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. రాయలసీమలో ఉద్యాన రంగంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పూర్వోదయ పథకం, నల్ల మల సాగర్ సహా ఇరిగేషన్ ప్రాజెక్టులు, వివిధ శాఖల్లో చేపట్టాల్సిన పీపీపీ ప్రాజెక్టులు, జల్ జీవన్ మిషన్ పథకం, సాస్కీ నిధుల వినియోగం వంటి అంశాలపై చర్చించారు. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు ఆయా పథకాలు, ప్రాజెక్టులపై సమీక్షించిన సీఎం... దావోస్ పర్యటన నుంచి తిరిగి రాగానే తనకు సమగ్ర నివేదికలు సమర్పించాలని మంత్రులకు, ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గత ఏడాది వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం... అలాగే సంక్షేమాన్ని అమలు చేశాం. 2026లో కీలక ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉంది. ముఖ్యంగా పూర్వోదయ స్కీం ద్వారా ప్రకాశం సహా రాయలసీమలోని తొమ్మిది జిల్లాల్లో అభివృద్ధి చేయొచ్చు. ఉద్యాన రైతులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. పూర్వోదయ స్కీంలో భాగంగా విడతల వారీగా ఉద్యాన రంగ అభివృద్ధిపై దృష్టి సారించాలి. ఈ ఏడాది 2 లక్షల హెక్టార్లల్లో ఉద్యాన పంటలు పండించేలా రైతులను సమాయత్తం చేయాలి. ఇక పథకంలో భాగంగా చేపట్టాల్సిన ఇరిగేషన్, రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, వేర్ హౌసింగ్ సదుపాయాలు, కోల్డ్ చెయిన్ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవాలి. ఆయా శాఖల్లో అభివృద్ధి చేయాల్సిన పనులపై జిల్లాల వారీగా జాబితాను సిద్ధం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ స్కీం కింద రూ. 40 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది... దీనికి అదనంగా మరిన్ని ప్రాజెక్టులను సిద్ధం చేయాలి."అని సీఎం ఆదేశించారు.

**ప్రాజెక్టులు పూర్తి చేయాలి... చెరువులను నింపాలి**

"ఇక ఈ ఏడాది ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలి. ముఖ్యంగా వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ఈ ఏడాదిలో పూర్తి చేయాల్సి ఉంది. వీటి నిర్మాణం విషయంలో టార్గెట్ పెట్టుకోవాలి. ఇక నల్లమల సాగర్ విషయంలో కేంద్రంతో, పొరుగు రాష్ట్రంతో సంప్రదింపులు జరపాలి. వివాదాలు లేకుండా రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందేలా సహకరించుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. సముద్రంలోకి వృధాగా వెళ్ళే వరద నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వినియోగించుకోవాలన్నదే ఉద్దేశం. అందుకే మేం అభ్యంతరం చెప్పలేదు. వృధాగా పోయే జలాలను వాడుకునేలా రూపొందించిన నల్లమల సాగర్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు తీసుకోవడంతోపాటు..పొరుగు రాష్ట్రం కూడా అభ్యంతరం చెప్పకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యాక అవసరమైన పక్షంలో తెలంగాణకు కూడా నీటిని ఇచ్చే పరిస్థితి ఉంటుంది. ఇక ఈ ఏడాది పీపీపీ పద్దతిన వివిధ రంగాల్లో పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. సుమారు 290 ప్రాజెక్టులను మొదటి విడతలో చేపట్టాలి. దీనికి కేంద్రం నుంచి సహకారం లభిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పీపీపీ పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయండి. జల్ జీవన్ మిషన్ పనుల్లో వేగం పెంచాలి. 2027 నాటికి ఈ స్కీం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**దావోస్ నుంచి వచ్చేలోగా నివేదికలు సిద్ధం చేయండి...**

"కీలక రంగాలకు సంబంధించిన వివిధ పథకాలను అమలు చేసే అంశంపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయండి. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత రిపోర్టులు సమర్పించాలి. ప్రణాళికలతోపాటు.. ఆయా పథకాల అమలుకు అధికారులు సిద్ధంగా ఉండడంతోపాటు.. క్షేత్ర స్థాయి యంత్రాంగాన్ని కూడా సిద్ధంగా ఉంచుకోవాలి. అలాగే సాంకేతిక పరమైన అంశాలు ఏమైనా ఉంటే.. వాటిని కూడా వెంటనే పరిష్కరించుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. అవసరమైన మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపండి."అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

**దిగ్గజ పారిశ్రామిక ప్రతినిధులతో సీఎం ముఖాముఖి**

దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ – ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఈ భేటీకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్‌కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్థిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత- స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సీఎం సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు. ఇజ్రాయెల్ ఆర్థిక పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లడ్జ్కీ తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కుడా హాజరు కానున్నారు. అనంతరం జాన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్ లక్ మారాంగేతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విజన్ టు వెలాసిటీ- డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

**ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ చర్చలకు సీఎం హాజరు**

దావోస్‌లో మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హెరైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్ఫెర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎస్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గోంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్సాఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజెనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే మరో కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. మొత్తంగా దావోస్‌లో 36 కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వాల మధ్య జరిగే 3 సమావేశాల్లో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ సమావేశాలు జరగనున్నాయి. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌లో సీఎం పాల్గొంటారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

**అమరావతిపై విషం చిమ్మేలా**

# జగన్ మాట్లాడుతున్నారు

రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపనున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి రూ.వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతి పనుల్లో వేగం పెంచిందన్నారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు.

**మద్యం కేసులో విజయసాయిరెడ్డికి**

# ఈడీ నోటీసులు

నోటీసుల్లో పేర్కొంది. మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు గతంలో విజయసాయిరెడ్డి హాజరై పలు అంశాలను వెల్లడించారు. ఈ కేసు విషయంలో రెండుసార్లు మీడియా ముందుకు వచ్చారు. గత ఏడాది ఏప్రిల్ 22న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తాను ఈ కేసులో విజిల్ బ్లోయర్ అంటూ పోస్టు పెట్టారు.

# అసలు సవాల్

రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

**చొరబాట్లే అసలైన సవాల్..**

బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు.

**ధర్మవరంలో పర్యావరణ హరిత ఉద్యమానికి**

# శ్రీకారం చుట్టనున్న మంత్రి సత్య కుమార్

మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన తల్లి పేరుతో ఒక చెట్టు నాటి, పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ప్రకృతితో భావోద్వేగ బంధాన్ని పెంపొందించుకోవాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన జీవన విధానం అందించాలంటే నేటి తరమే చెట్లు నాటి ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ధర్మవరం నియోజకవర్గాన్ని హరితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ 10,000 చెట్ల నాటే కార్యక్రమంలో పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారుల వెంట, ప్రజా ప్రాంగణాల్లో మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించామని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలతో కలిసి తీసుకుంటామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ధర్మవరం నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం అనే నినాదంతో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమం, ధర్మవరం నియోజకవర్గాన్ని పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిపే దిశగా ఒక కీలక అడుగుగా నిలవనుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# వాహనాల దారి మళ్లింపు

వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుంటూరు–మిర్యాలగూడ- హాలియా- చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్–65పై ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**19న ఏప్రిల్ నెల**

# శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల

వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు.

మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు **https://ttdevasthanams.ap.gov.in** వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

# ప్రజలు వెళ్లగొట్టారు

కార్యాలయంలో కొంత భాగాన్ని అప్పటి బీఎంసీ అధికారులు అక్రమ కట్టడం పేరుతో కూల్చేశారు. దీనిపై అప్పట్లో ఆమె ముంబయి కోర్టును ఆశ్రయించగా.. అధికారుల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. "బీఎంసీది కక్ష సాధింపు చర్యలాగే కన్పిస్తోంది. కంగనాను బెదిరించేందుకే ఆమె కార్యాలయాన్ని కూల్చినట్లుగా స్పష్టంగా తెలుస్తోంది. ఈ చర్యలను తక్షణమే ఆపాలి. నటికి జరిగిన నష్టాన్ని బీఎంసీనే పూడ్చాలి" అని కోర్టు ఆనాడు తీర్పు వెలువరించింది. బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య కేసు దర్యాప్తు గురించి నాడు కంగనా రనౌత్ మాట్లాడుతూ.. మూవీ మాఫియా కంటే ముంబయి పోలీసులంటేనే భయంగా ఉందని పేర్కొన్నారు. అవి కాస్తా రాజకీయ దుమారం రేపాయి. దీంతో శివసేన నేతలు, నటికి మధ్య కొన్ని రోజుల పాటు మాటల యుద్ధం సాగింది. ఆ సమయంలో ఈ కూల్చివేత చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.

# కారుతో ఢీకొట్టి..

పార్టీ (బీఎన్‌పీ) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బు ఇవ్వకుండా వెళ్లడానికి ప్రయత్నించడంతో రిపోన్ అతడిని ఆపడానికి ప్రయత్నించాడు. ఇంధనానికి అయిన డబ్బు చెల్లించాలని అడగడంతో ఆగ్రహానికి గురైన హషేమ్ కారుతో రిపోన్ పైకి దూసుకువెళ్లాడు. కారు తన పైనుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలైన రిపోన్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. అబుల్ హషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. కాగా దాదాపు మూడు వారాల వ్యవధిలోనే పది మంది హిందువులు హత్యకు గురవడంతో బంగ్లాలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# రిపబ్లిక్ డే అలర్ట్..

ఉగ్రనెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపాయి. గతేడాది దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన నేపథ్యంలో.. నిఘా వర్గాల హెచ్చరికలపై అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ సహా ఇతర ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

# ఎటూ చూసినా ఆందోళనలే..

వీలు కాలేదన్నారు. ఈ రెండు వారాలపాటు క్షణమొక యుగంలా గడిచిందన్నారు. తిరిగి భారత్‌కు వస్తామనుకోలేదని.. ఇటువంటి క్లిష్ట సమయంలో తమను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తమ వారి కోసం విమానాశ్రయానికి చేరుకున్న కుటుంబసభ్యులు మాట్లాడుతూ.. చాలా రోజులుగా తమ వారితో ఎటువంటి సంప్రదింపులు లేవన్నారు. ఇరాన్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో వారి పరిస్థితిపై తాము ఆందోళన చెందామని.. కానీ మోదీ ప్రభుత్వం చొరవతో తమ కుటుంబసభ్యులు తిరిగి వచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇరాన్‌లో ప్రస్తుతం 10 వేలమందికి పైగా భారతీయులు (విద్యార్థులు సహా) నివసిస్తున్నట్లు అంచనా. వివిధ ప్రాంతాల్లో ఉన్న వీరిని సంప్రదించేందుకు టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయ సిబ్బంది ప్రయత్నాలు చేస్తోంది. అనేక ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం, మరికొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు పనిచేస్తుండడం ఇందుకు ఇబ్బందికరంగా మారినట్లు తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారిని చేరుకునేందుకు ఎంబసీ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అందుబాటులో ఉన్న మార్గాల్లో దేశాన్ని వీడాలని విదేశాంగ శాఖ వారికి సూచించింది. స్వదేశానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నవారిని సురక్షితంగా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది.

# ఎడిటర్ వాయిస్

## కూటమి గేట్లు ఓపెన్.. వారందరికీ వెల్‌కమ్

ఏపీలో కూటమి పాలన నెమ్మదిగా రెండేళ్ళకు చేరువ కావస్తోంది. ఇక పాలన మీద జనాలు తమ ఒపీనియన్ ని ఓపెన్ గా రైజ్ చేసే టైమ్ కూడా స్టార్ట్ అవుతున్న నేపథ్యం ఇదే. మరో వైపు చూస్తే వైసీపీ కూడా 2026 కొత్త ఏడాదిలో తన రాజకీయ యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేసుకుంటోంది. అయితే ఓటమి తరువాత వైసీపీ అయితే పెద్దగా కార్యక్రమాలు చేసినది లేదు, అధినేత జగన్ కూడా జనంలోకి వచ్చినది లేదు, కానీ ఇక మీదట వైసీపీ వెళ్లాలని చూస్తోంది. అయితే వైసీపీ జనంలోకి వెళ్ళి బలపడకుండా ఎత్తులు పై ఎత్తులు వేసేందుకు కూటమి గట్టిగానే స్కెచ్ గీస్తోంది. 2029 లోనూ గెలవాలని చూస్తోంది. అంతే కాదు ఏకంగా 15 ఏళ్ళ పాటు ఏపీలో కూటమి పాలన సాగాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనేక సార్లు చెబుతూ వచ్చారు. అయితే ఇవి కేవలం మాటలు కాదు ఇపుడు చేతలకు టీడీపీ కూటమి దిగుతోంది అని అంటున్నారు.

**వైసీపీ వీక్ కావాల్సిందే :**

వైసీపీని ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రానీయకుండా వీక్ చేయాలని కూటమిలో ప్రధాన పార్టీలు అయిన టీడీపీ జనసేన డిసైడ్ అయ్యాయని అంటున్నారు. ఇందుకోసం తగిన రాజకీయ ప్రణాళికను సిద్ధం చేసినట్లుగా చెబుతున్నారు. దీని ప్రకారం పార్టీలు ఎవాఇనా కానీ నాయకులు మంచిగా ఉంటే చాలు, వారు వివాదరహితంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచన ఉంటే కనుక వారిని చేర్చుకోవడానికి టీడీపీ జనసేన సిద్ధం అవుతున్నాయని చెబుతున్నారు. వైసీపీలో బలమైన నాయకులు అనేక మంది ఉన్నారు. వారిని టార్గెట్ చేశారు అని అంటున్నారు.

**సైలెంట్ గా ఉన్న వారికి :** ఇక పేరుకు వైసీపీలో ఉన్నా కూడా ఆ పార్టీలో సైలెంట్ గానే అనేక మంది ఉన్నారు. వారు సొంత పార్టీ తీరు పట్ల కొంత అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. అదే సమయంలో తమ రాజకీయ జీవితం మీద కూడా వారు ఆందోళన చెందుతునట్లుగా చెబుతున్నారు. ఇలాంటి వారి విషయంలో టీడీపీ జనసేన టార్గెట్ చేసి మరీ చేర్చుకునేందుకు పావులు కదుపుతున్నాయని అంటున్నారు. ప్రజలలో పలుకుబడి ఉండి పనిచేసే తత్వం ఉన్న వారిని చేర్చుకుంటే కూటమి ఒక వైపు మరింతగా బలపడుతుందని అదే సమయంలో వైసీపీ వీక్ అవుతుందని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. దీంతో వైసీపీలో ఈ తరహా నేలత లిస్ట్ ప్రిపేర్ చేస్తూ ఎవరికి వారుగా చేర్చుకునేందుకు టీడీపీ జనసేన పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతున్నాయని అంటున్నారు.

**వైసీపీ రాకుండానే :** వైసీపీ ఇపుడు విపక్షంలో ఉంది. ఆ పార్టీ ఏజ్ 15 ఏళ్ళు, గతంలో బలమైన ప్రతిపక్షంగా ఉంది, ఆ తరువాత అధికారంలోకి వచ్చింది. ఇపుడు చూస్తే విపక్షంలో 11 సీట్లు సాధించినా 40 శాతం ఓటు షేర్ దక్కించుకుంది. దాంతో వైసీపీ మళ్ళీ అధికారంలోకి తప్పకుండా వస్తామని అంటోంది. అయితే ఆ చాన్స్ వైసీపీ ఇవ్వకూడదు అంటే బాగా వీక్ చేయాలన్నది కూటమి పార్టీల రాజకీయ మంత్రాంగం గా ఉందని అంటున్నారు.

**వారికి కండువాలతో :** వైసీపీ నుంచి వచ్చే నాయకులకు స్వాగతం పలకాలన్నది సూత్రప్రాయంగా నిర్ణయించారు అని అంటున్నారు. రాజకీయంగా వైసీపీని ఈ విధంగా దెబ్బ తీయాలని కూడా ఆలోచిస్తున్నారు. అందుకే ఏ ప్రాంతం అని కానీ ఏ నియోజకవర్గం అని కానీ ఏ జిల్లా అని కానీ చూడకుండా బెస్ట్ లీడర్ జనంలో ఎంతో కొంత పేరుంది అని కనుక రిపోర్టు ఉంటే చాలు వారికి ఎర్ర తివాచీ పరచి వెల్ కం చెబుతారు అని అంటున్నారు. ఇది ఒక విధంగా వైసీపీలో అసంతృప్తిగా ఉన్న నేతలకు మంచి అవకాశంగా చెబుతున్నారు. అయితే వైసీపీకి మాత్రం అగ్ని పరీక్షగా పేర్కొంటున్నారు. ఈ భారీ రాజకీయ సవాల్ కూటమి నుంచి ఎదురైతే వైసీపీ ఎలా తట్టుకుంటుంది అన్నది కూడా పెద్ద చర్చగా ఉంది.

**న్యూట్రల్ లీడర్స్ తో :** అంతే కాదు ఏ రాజకీయ పార్టీకి చెందని న్యూట్రల్ లీడర్స్ ని కూడా తమ పార్టీలలో చేర్చుకోవడం ద్వారా వైసీపీ గ్రాఫ్ ఏ మాత్రం పెరగకుండా చెక్ పెట్టాలని టీడీపీ జనసేన వ్యూహ రచన చేస్తున్నాయని అంటున్నారు. ఎన్నికలు చూస్తే ఇంకా మూడేళ్ళకు పై దాటి ఉన్నాయి కానీ ఇప్పటి నుంచే తమ పొలిటికల్ యాక్షన్ అమలు చేయాలని కూటమి పార్టీలు డిసైడ్ కావడం అయితే రాజకీయంగా ప్రకంపనలు రేపేలా ఉందనే అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## తల్లీకుమారుల అక్రమ దందా.. రూ.204 కోట్లు

**విలాసవంతమైన జీవితం.. దుబాయ్ ముఠాతో సంబంధాలు**

**అక్కడే బెట్టింగులు, క్రిప్టో కరెన్సీ వ్యవహారాలు**

**పేదల ఖాతాల్లోకి కోట్ల కొద్దీ బెట్టింగ్ సొమ్ము - అదంతా డ్రా చేసుకునేది తల్లీ కుమారులే..**



**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** భర్త కరోనా సమయంలో మరణించటంతో షబానా అబ్దుల్ బారీ కుటుంబ పోషణకు అడ్డదారినే ఎంచుకుంది. తల్లి చూపిన మార్గంలో సులువుగా డబ్బు చేతికి అందుతోందని.. తాను చదువుతున్న బీకాం కోర్సును మధ్యలోనే వదిలిన 22 ఏళ్ల మహ్మద్ ఉజైఫ్ ఏడాది తిరక్కుండానే రూ.లక్షలు సంపాదించాడు. బెంగళూరు జేపీ నగరలో ఖరీదైన అపార్ట్‌మెంట్‌కు నెలకు రూ.60వేలు అద్దె చెల్లించేవాడు. అతను ధరించే బూట్ల ధర రూ.లక్ష కాగా, చేతి గడియారం విలువ రూ.15 లక్షల పైమాటే. తల్లీకుమారుల అక్రమ వ్యాపారాన్ని బెంగళూరు పోలీసులు బయటపెట్టారు. నగర కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ నేతృత్వంలోని సైబర్ పోలీసుల బృందం దిల్లీ పోలీసుల సాయంతో ఈ తల్లీకుమారులతో పాటు దుబాయ్‌లోని సైబర్ ముఠా వ్యవహారాన్ని ఛేదించింది. వారు వెల్లడించిన వివరాలిలా.. మహ్మద్ ఉజైఫ్, షబానా అబ్దుల్ బారీ తమ దందాకు బెంగళూరుతో పాటు దేశంలోని పలు నగరాల్లోని ఆస్పత్రుల్లో చికిత్సల కోసం వచ్చే పేద రోగులను ఎంచుకున్నారు. వారికి రూ.2-5 వేల వరకు కమీషన్ ఆశ చూపి వారి పేరిట బ్యాంకు ఖాతాలు తెరుస్తారు. వాటికి అనుబంధంగా రెండేసి సిమ్‌కార్డులు తీసుకుంటారు. అప్పటినుంచి బెట్టింగ్ వ్యవహారం మొదలుపెడతారు. 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ కేసులో ముంబయి పోలీసులు అరెస్ట్ చేసిన ప్రేమ్ తనేజా నేతృత్వంలో ఈ పేదల పేరిట బెట్టింగ్‌లు వేస్తూ, క్రిప్టోకరెన్సీ లావాదేవీలు చేస్తారు. ఒక సీజన్‌లో బెట్టింగ్ మొత్తం పూర్తయిన తర్వాత షబానా అబ్దుల్ బారీ దుబాయ్ వెళ్లి భారతీయ ఖాతాల్లోకి ఆ మొత్తాన్ని బదిలీ చేయిస్తారు. ఇక్కడ ఆమె కుమారుడు ఉజైఫ్ ఆ డబ్బును డ్రా చేస్తాడు. అందులో తమ వాటా పోను మిగిలిన మొత్తాన్ని ఇతరులకు కమీషన్‌గా అందిస్తారు. ఇలా రెండేళ్లలో రూ.204 కోట్ల విలువైన అక్రమ లావాదేవీలు చేసినట్లు పోలీసులు తేల్చారు. ఈ నెల 14న ఈ నేరాలతో సంబంధం ఉన్న 11 మందిని అదుపులో తీసుకోగా ఈ నేరాలకు నేతృత్వం వహించే తల్లీ కుమారులను శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి 9 వేల బ్యాంకు ఖాతా పుస్తకాలు, రూ.25 లక్షల నగదు, 242 డెబిట్ కార్డులు, 58 మొబైల్ ఫోన్లు, 531 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

## సముద్ర స్నానానికి వెళ్లి నలుగురి గల్లంతు

**ఇద్దరి మృతదేహాలు లభ్యం..మరో ఇద్దరి కోసం గాలింపు**

**మృతులిద్దరూ అన్నాచెల్లెళ్లు, మిగిలినవారు బంధువులు, స్నేహితులు**

**అల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** వారంతా బంధువులు. తల్లిదండ్రుల నిరాదరణకు గురయ్యారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నవారు కొందరైతే.. మరికొందరు అక్కడి నుంచి మరోచోట చదువుకునేందుకు వెళ్లారు. పండగ సెలవులు కావడంతో ఇంటికి వెళ్లిన వారంతా కనుమరోజు ఒకచోట కలిశారు. సరదాగా గడిపేందుకు సముద్రతీరానికి వెళ్లారు. భారీ అలల ధాటికి ఆరుగురు నీటమునిగారు. వారిలో ఇద్దరిని మత్స్యకారులు కాపాడారు. ఇద్దరి మృతదేహాలు బయటకు కొట్టుకురాగా.. గల్లంతైన మరో ఇద్దరి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

**బయటపడిన చిన్నబ్బయ్య, వెంకటేష్**

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన ఈగ అమ్ములు(14), ఈగ బాలకృష్ణ అలియాస్ చిన్నా(15), చిన్నబ్బయ్య, అల్లూరు మండలంలోని బీఎంఆర్ కాలనీలో ఉంటున్న కొమరగిరి అభిషేక్, చేజర్ల మండలానికి చెందిన గంధళ్ల సుధీర్, తిరుపతి జిల్లా వెంకటగిరికి చెందిన వెంకటేష్ సమీప బంధువులు, స్నేహితులు. వీరిలో అమ్ములు, బాలకృష్ణ, చిన్నబ్బయ్యలు తోబుట్టువులు. అల్లూరు సమీపంలోని ఎర్రపుగుంట వద్ద బంధువుల ఇంటికొచ్చారు. శుక్రవారం కనుమ సందర్భంగా వారితోపాటు మిగిలిన ముగ్గురు కలసి ఒంటిగంట సమయంలో ఇస్కపల్లి సమీపంలోని సముద్రం వద్దకు చేరుకున్నారు. స్నానాలు చేసేందుకు నీటిలో దిగగా.. ఒక్కసారిగా భారీగా అలలు లోపలికి లాక్కెళ్లాయి. అమ్ములు, బాలకృష్ణ, అభిషేక్, గంధళ్ల సుధీర్ గల్లంతయ్యారు. మత్స్యకారులు అప్రమత్తమై సముద్రంలోకి కొట్టుకుపోతున్న చిన్నబ్బయ్య, వెంకటేష్‌లను రక్షించారు. మరింత గాలించగా అమ్ములు, బాలకృష్ణ అలియాస్ చిన్నా మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైన అభిషేక్, సుధీర్‌ల ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## 'లక్కీడ్రా' పేరుతో మోసాలు..

**ఇన్‌ఫ్లూయెన్సర్లకు సజ్జనార్ వార్నింగ్**




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** బెట్టింగ్ యాప్‌ల మోసాలపై ఉక్కుపాదం మోపడంలో కీలకంగా వ్యవహరించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్.. ఇప్పుడు లక్కీ డ్రాలపై దృష్టి సారించారు. డ్రాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇన్‌ఫ్లూయెన్సర్లను హెచ్చరించారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం పోస్ట్ పెట్టారు. కార్లు, బైకులు, డీజేలు ఇస్తామంటూ కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు సామాజిక మాధ్యమాల్లో లక్కీడ్రా పేరుతో మోసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. అమాయక ప్రజల ఆశను ఆసరాగా చేసుకుని మోసం చేసే ఇన్‌ఫ్లూయెన్సర్లపై ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్, 1978 కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

## నంద్యాలలో విషాదం..

**ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య**

**నంద్యాల నేర వార్తలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నంద్యాల ఎన్జీవో కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలను చంపి.. తల్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతులను మల్లిక (26), ఇషాన్ సాయి(2), పరిమిత(7 నెలలు)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక లలితా నగర్‌కు చెందిన ఉదయ్ కిరణ్‌కు.. ఎన్జీవో కాలనీకి చెందిన మల్లికతో ఏడేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. కొన్నేళ్ల నుంచి భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. నిన్న రాత్రి కూడా గొడవ జరిగినట్లు సమాచారం. అనంతరం పిల్లలను తీసుకుని గదిలోకి వెళ్లి మల్లిక తలుపు వేసుకుంది. తర్వాత పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఉదయం గది తలుపులు బద్దలు కొట్టి చూడగా.. ముగ్గురూ విగత జీవులుగా పడి ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నాడు కవలలను బలితీసుకున్న ప్రమాదం

**వరుసగా భార్యాభర్తల బలవన్మరణం**

**తల్లాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో ఇద్దరు కవల కుమారులు చనిపోయారు... వారి మరణాన్ని తట్టుకోలేక కొన్నాళ్లకే భార్య ఆత్మహత్యకు పాల్పడింది.... అటు అల్లారుముద్దుగా చూసుకుంటున్న పిల్లలు తిరిగిరాని లోకాలకు చేరడం, ఇటు కట్టుకున్న భార్య తనను వీడటంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఎవరూ లేని ఒంటరి జీవితం గడపలేక... మరణానికి ఆహ్వానం పలికాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండల మిట్టపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుత్తికొండ వినోద్‌కుమార్(36) ఈ నెల 7న ఇంట్లో ఉరేసుకోగా... అపస్మారక స్థితిలో ఉన్న అతడిని స్థానికులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గతేడాది ఏప్రిల్ 28న వినోద్‌కుమార్ ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో వినోద్‌కుమార్-రేవతి దంపతుల కవల కుమారులు వరుణ్-తరుణ్ మృతి చెందారు. కుమారులు చనిపోవడంతో కుంగిపోయిన రేవతి... ఈ నెల 1న ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన వినోద్‌కుమార్ ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తల్లాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

## మావోయిస్టు నారాయణరావు మేనల్లుడి అరెస్టు

**వజ్రపుకొత్తూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఏవోబీ కమిటీ సభ్యుడు, మావోయిస్టు నారాయణరావు మేనల్లుడిని పోలీసులు అరెస్టు చేశారు. విధినిర్వహణలో భాగంగా వజ్రపుకొత్తూరు పోలీసులు గురువారం జీపులో వెళ్తుండగా.. ఓ వ్యక్తి పారిపోతుండటాన్ని గమనించారు. వెంటనే అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, సమాధానాలు అనుమానాస్పదంగా చెప్పాడు. మరింత లోతుగా విచారిస్తే ఆయన వజ్రపుకొత్తూరు మండలం రాజాం గ్రామానికి చెందిన గోకర్ల ఆనందరావు అలియాస్ ఆనంద అని, మావోయిస్టుల సానుభూతిపరుడని తేలింది. ఈయన మావోయిస్టు నారాయణరావు మేనల్లుడు. ఏవోబీ జెడ్‌బీసీ ప్రాంతాల్లో విధ్వంసాలకు పాల్పడటం, నక్సలైట్ల కార్యకలాపాల్లో తలదూర్చడం, దళ సభ్యులను చేర్చడంతో పాటు జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం, గుత్తేదారులు, వర్తకులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేయడం వంటి చర్యలతో సంబంధమున్నట్లు గుర్తించి కేసులు నమోదుచేశారు. శుక్రవారం టెక్కలి కోర్టుకు తీసుకెళ్లగా న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు.




## వాళ్ల కోసం ఫ్యాషన్ ఈవెంట్లు నిర్వహిస్తోంది..

ఫ్యాషన్ అంటే చాలామంది దృష్టిలో ఓ ట్రెండ్. కానీ తన దృష్టిలో స్వేచ్ఛ అంటోంది ప్రముఖ ఫ్యాషనర్ షగున్ గుప్తా. ఎవరైనా దీన్ని స్వేచ్ఛగా, సౌకర్యంగా ఫాలో అవ్వచ్చంటోంది. ఓ సాధారణ ఫ్యాషన్ డిజైనర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఇప్పుడు ఏకంగా ఓ ఫ్యాషన్ ప్రొడక్షన్ హౌస్‌నే నిర్వహిస్తోంది. ఈ వేదికగా దేశ, విదేశాల్లో ప్రత్యేకంగా ఫ్యాషన్ షోలు నిర్వహిస్తూ.. ఎంతోమంది యువ ఫ్యాషనర్లు తమ నైపుణ్యాలు, క్రియేటివిటీని ప్రపంచానికి చాటుకొనే అవకాశం అందిస్తోంది. మరోవైపు ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్ వీక్స్‌లోనూ పాల్గొనే అవకాశం వారికి కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తోంది షగున్. అలా ఇటీవలే దిల్లీలో ఆమె నిర్వహించిన ఓ ఈవెంట్ అందరి దృష్టిని ఆకర్షించింది. 'ఫ్యాషన్ హద్దులు చెరిపేస్తూ.. చర్మఛాయ, శరీరాకృతులకు అతీతంగా దీన్ని అందరికీ చేరువ చేయడమే తన లక్ష్యమం'టోన్న షగున్ ఆంత్రప్రెన్యూర్ జర్నీ ఇది!

**ఫ్యాషన్‌పై మక్కువతో!**

సిమ్లాలో పుట్టి పెరిగిన షగున్‌కు ఫ్యాషన్ అంటే చిన్నతనం నుంచే ఇష్టం. ఈ మక్కువతోనే ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫ్యాషన్లను ఎంచుకొని ధరించేది. అయితే కొన్నేళ్ల తర్వాత అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో స్థిరపడిన ఆమె.. భారతీయ మూలాల్ని, ఇక్కడి ఫ్యాషన్ శైలుల్ని మర్చిపోలేదు. ఇక ఫ్యాషన్ డిజైనింగ్‌పై తనకున్న ఇష్టంతో ఇదే దిశగా చదువు కొనసాగించిన ఆమె.. చదువు పూర్తయ్యాక భారతీయ సంప్రదాయ ఫ్యాషన్లను రూపొందించి అక్కడ విక్రయించాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఓ చిన్న ఫ్యాషన్ స్టోర్‌ని తెరిచింది. 'ఫ్యాషన్ నా మనసుకు బాగా దగ్గరైన అంశం. అందులోనూ భారతీయ సంప్రదాయ వస్త్రధారణ అంటే నాకు మరింత ఇష్టం. ఈ మక్కువతోనే ఇక్కడి ఫ్యాషన్ల స్ఫూర్తితో విభిన్న దుస్తులు రూపొందించి అమెరికాలో విక్రయించాలని 'ఎల్‌ఏ ఫ్యాషన్ క్లోజెట్' పేరుతో ఓ చిన్న బొటిక్ ప్రారంభించా. ఈ క్రమంలో ఓవైపు నేను డిజైన్ చేసిన దుస్తులు విక్రయిస్తూనే.. మరోవైపు ఫ్యాషన్‌పై అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు, వర్క్‌షాప్స్ నిర్వహించేదాన్ని. ఇందులో భాగంగా సస్టెయినబిలిటీ, రీసైక్లింగ్, అప్‌సైక్లింగ్.. వంటి అంశాలపై అవగాహన కల్పించాను. అమెరికా వ్యాప్తంగా భారతీయులు ఎక్కడ నివసిస్తే అక్కడికి వెళ్లి మహిళల్లో చైతన్యం కలిగించేలా ఎన్నో ఫ్యాషన్ ఈవెంట్లు నిర్వహించాను. ఇవే ఫ్యాషన్ రంగంలో నా పరిధిని మరింత విస్తరించుకునే అవకాశం నాకు కల్పించాయి..' అంటోంది షగున్.

**బొటిక్ టు ప్రొడక్షన్ హౌస్!**

'మహిళలే తోటి మహిళల్ని ప్రోత్సహించగలరు.. అప్పుడే అద్భుతాలు సాధ్యమ'ని నమ్మిన షగున్.. తాను నిర్వహించిన ఈవెంట్ల ద్వారా ఎంతోమంది ఔత్సాహిక ఫ్యాషనర్లలో దాగున్న డిజైనింగ్ నైపుణ్యాల గురించి తెలుసుకున్నారు. అయితే వాళ్లు ఈ రంగంలో రాణించేందుకు సరైన వేదిక, ప్రోత్సాహం లేవని గుర్తించిన ఆమె.. ఆ అవకాశాలేవో తానే ఇవ్వాలనుకున్నారు. అందుకే తన బొటిక్‌ను ఫ్యాషన్ ప్రొడక్షన్ హౌస్‌గా మార్చేశారామె. 'ఔత్సాహిక ఫ్యాషన్ డిజైనర్లను ప్రోత్సహించడమే మా ప్రొడక్షన్ హౌస్ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో వాళ్లు రూపొందించే దుస్తులతో ఫ్యాషన్ షోలు ఏర్పాటుచేస్తూ.. తద్వారా వాళ్లలోని సృజనను బయటికి తీసుకొచ్చే దిశగా కృషి చేస్తున్నాం. అయితే ఇందుకోసం వైవిధ్యమైన ఫ్యాషన్ నైపుణ్యాలున్న డిజైనర్లను ఎంచుకుంటున్నాం. ముఖ్యంగా పర్యావరణహిత ఫ్యాషన్లు, ప్లస్ సైజ్ క్లాతింగ్, చర్మఛాయ-శరీరాకృతికి అతీతంగా దుస్తులు రూపొందించే డిజైనర్లను ప్రోత్సహించేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నాం.. ఎందుకంటే ఫ్యాషన్ అనగానే కొంతమందిలో కొన్ని అపోహలుంటాయి. ఈ శరీరాకృతికి ఈ దుస్తులు సరిపడవని, చర్మ ఛాయ తక్కువగా ఉన్న వారికి ఫలానా రంగు దుస్తులు నప్పవని అనుకుంటారు. ఇలా వాళ్ల ఆలోచనలు తప్పని చెప్పడమే లక్ష్యంగా దుస్తులు రూపొందించే డిజైనర్లను ప్రోత్సహించేందుకు మా వేదిక ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది..' అంటున్నారీ ఫ్యాషనర్.

**అదే మా లక్ష్యం!**

ఇలాంటి ఔత్సాహిక ఫ్యాషనర్లు రూపొందించే విభిన్న ఫ్యాషన్లను ప్రపంచానికి పరిచయం చేసేందుకు తన సంస్థ వేదికగా ప్రత్యేకంగా ఫ్యాషన్ షోలు నిర్వహిస్తున్నారు షగున్. అంతేకాదు.. దేశ, విదేశాల్లో జరిగే ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొనేలా వారిని ప్రోత్సహిస్తున్నారు. 'ఇటీవలే దిల్లీలో ఓ ఫ్యాషన్ ఈవెంట్ నిర్వహించాం. ఇందులో ఫ్యాషన్ విద్యార్థులతో పాటు పలువురు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లూ పాల్గొన్నారు. వీళ్లు రూపొందించిన దుస్తులు ఎంతోమందిని ఆకట్టుకోవడమే కాదు.. ఆలోచింపజేశాయి కూడా! అయితే ఇది మా మొదటి ఈవెంట్ కాదు.. ఇప్పటికే లాస్ వెగాస్, మిలాన్, కేన్స్ వేదికలపై సత్తా చాటాం. త్వరలోనే లాస్ ఏంజెలెస్‌లో జరగబోయే ఫ్యాషన్ ఈవెంట్ కోసం సిద్ధమవుతున్నాం. ఆపై కేన్స్, మారిషస్, దుబాయ్.. వేదికలపై సమాజంలో స్ఫూర్తి నింపే ఫ్యాషన్లు, ఆయా డిజైనర్ల సృజనను విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. నా దృష్టిలో ఫ్యాషన్ అంటే ఒక్క చోటికే, కొంతమంది వ్యక్తులకే పరిమితం కాదు.. ఎవరైనా దీన్ని స్వేచ్ఛగా ఫాలో అవ్వచ్చు.. సౌకర్యంగా ఉండచ్చు..' అంటూ తన మాటలతోనూ స్ఫూర్తి నింపుతున్నారు షగున్.



# యానాం కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు

## అమలాపురం టూరిజానికి కొత్త వెలుగులు - యానాం కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు సూపర్ హిట్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సూరసేన యానాం (ఆంధ్రా గోవా) కోకో బీచ్ ఫెస్టివల్ రాష్ట్ర స్థాయి పండుగగా రూపుదిద్దుకుంది. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దార్శనికతకు నివెత్తు నిదర్శనం. కోనసీమ గడ్డపై సంక్రాంతి సంబరాలు ఈ ఏడాది కొత్త చరిత్రను లిఖించాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కృషితో సూరసేన యానాం (ఆంధ్రా గోవా) కోకో బీచ్ ఫెస్టివల్ రాష్ట్ర స్థాయి పండుగగా రూపుదిద్దుకుంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి పరిచయం అవుతున్నాయి. పర్యాటక అభివృద్ధి పథంలో అమలాపురం నియోజకవర్గం వేగంగా ముందుకు సాగుతుండగా, యానాం కోకో బీచ్ రాష్ట్ర పర్యాటక పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా యానాం కోకో బీచ్‌కు వచ్చే పర్యాటకులకు ఎలాంటి రవాణా ఇబ్బందు కలగకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆనందరావు జనవరి 14, 15, 16 తేదీల్లో ఉచిత ఆటో సేవలను ఏర్పాటు చేశారు. ఎస్. యానాం సచివాలయం నుంచి కోకో బీచ్ వరకు ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉండటంతో పర్యాటకు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యమే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయానికి అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభించాయి. గంగిరెద్దుల ఆట, హరిదాసుల కీర్తన, జానపద కోలాటాలు,



జానపద గేయాలు వెరసి కోనసీమ సంక్రాంతి సంప్రదాయం యానాం కోకో బీచ్‌లో కనువిందు చేసింది. ప్రకృతి ఒడిలో, సముద్ర తీరంలో సంప్రదాయ పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంక్రాంతి సంబరాల తొలి రోజే యానాం బీచ్ జనసంద్రంగా మారింది. ప్రముఖ సినీ నటీనటు, సింగర్స్, 'ఢీ' డ్యాన్సర్ల ప్రదర్శన యువతను ఉర్రూతలూగించాయి. స్టేజ్ పైన సాగిన డ్యాన్స్, పాటలతో బీచ్ ఉత్సవ కళను సంతరించుకుంది. శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ఎమ్మెల్యే ఆనందరావు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించడం విశేషం. జనవరి 15న జరిగిన రెండవ రోజు వేడుకలు మరింత వైభవంగా సాగాయి. పిల్లల కోసం



ప్రత్యేక ఆటల జోన్, వాటర్ బోటింగ్, జెయింట్ వీల్, జంపింగ్ క్యాజిల్స్ ఏర్పాటు చేయడంతో కుటుంబాలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాకారుల జానపద, సినీ ప్రదర్శన ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. వేలాది మంది పర్యాటకు సెల్ఫీలతో పండుగ జ్ఞాపకాలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, "మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో, ప్రజలందరూ ఒకే చోట ఆనందంగా గడిపేందుకు ఈ సంక్రాంతి సంబరాలను ఏర్పాటు చేశాం. పిల్లలకు ఆట, పెద్దలకు సాంస్కృతిక కార్యక్రమాలు అందించడం ఆనందంగా ఉంది అని తెలిపారు.

యానాం కోకో బీచ్‌లోని ఏర్పాట్లను చూసి పర్యాటకు మురిసిపోయారు. 'గోవాను తలపిస్తున్న యానాం తీరం' అంటూ ప్రశంసలు కురిపించారు. ఇంతటి గొప్ప పండుగను ప్రజలకు అందించిన ఎమ్మెల్యే ఆనందరావు కి ధన్యవాదాలు అంటూ సందర్శకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేదికపై 'సుమతి శతకం' మూవీ టీమ్ సందడి చేయగా, 'గేదెల రాజు' సినిమా ట్రైలర్‌ను ఎమ్మెల్యే ఆనందరావు ఆవిష్కరించారు. స్థానిక కళాకారులు, దర్శకులు, నటులకు ప్రోత్సాహం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. యానాం కోకో బీచ్‌లోని సంక్రాంతి సంబరాలు కేవలం ఈవెంట్ కాదు - అది నిజంగా ప్రజల పండుగ. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. మూడవ రోజూ కూడా బీచ్ జనసంద్రంగా మారి ఉత్సవ ఉత్సాహం పీక్స్‌కు చేరింది. కనుమ రోజున రాష్ట్ర, కేంద్ర మంత్రు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర ప్రముఖులు హాజరవుతుండటంతో కార్యక్రమానికి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సూరసేన యానాం (ఆంధ్రా గోవా) కోకో బీచ్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అమలాపురం నియోజకవర్గానికి, కోనసీమ పర్యాటకానికి కొత్త గుర్తింపును తీసుకొచ్చాయి. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దూరదృష్టి, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావం వల్లే ఈ వేడుక ఓవరాల్ సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇది అభివృద్ధి వైపు అడుగు వేస్తున్న అమలాపురం నియోజకవర్గానికి గర్వకారణం.









## తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రాంబాబు మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే శిరీష దేవి



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త రాజి రాంబాబు శుక్రవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిరీష దేవి కన్నీటితో విలపిస్తున్న రాంబాబు కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీలో చురుకుగా వ్యవహరించే రాంబాబు మరణించడం పార్టీకి తీరని లోటు అని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఆయన భౌతిక కాయం పై ఎమ్మెల్యే అలాగే ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, పిఏసిఎస్ చైర్మన్ ముప్పన కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు దంతులూరి శివాజి రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం ప్రీమియర్ లీగ్ 2026 విజేత "డిజర్ట్ ఈగల్స్"

### ప్రతిష్టాత్మక ఫైనల్లో రాయల్ వారియర్స్ పై 5 వికెట్ల తేడాతో విజయం
### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన వీరబాబు - క్రీడాకారులను అభినందించిన ఎంపిపీ నౌడు వెంకటరమణ

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినాలలో యువత జూద క్రీడల ఆసక్తి వైపు వెళ్లకుండా ఆరోగ్యం తో పాటు ఆహ్లాదాన్ని కలిగించే క్రీడలపూ దృష్టి నిలపడం అభినందనీయమని మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రాయవరం లోని యువకులంతా కలిసి స్థానిక నాయకులు, పెద్దల ఆర్థిక సహకారంతో సంక్రాంతి సంబరాలలో భాగంగా రాయవరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను జనవరి 12 నుండి 16 వ తేదీ వరకూ నిర్వహించగా ఈ పోటీలలో గ్రామంలోని ఆటపై మక్కువ కలిగిన యువకులు ఐదు జట్లుగా ఏర్పడి, లీగ్ మ్యాచ్ లు నిర్వహించారు. కాగా శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రాయల్ వారియర్స్, డిజర్ట్ ఈగల్స్ జట్లు తలపడ్డాయి. హెూరాహెూరీగా సాగిన మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ వారియర్స్ కు కెప్టెన్ వంశీధర్ (13) పరుగులతో మంచి ఆరంభం అందించే ప్రయత్నం చేసినప్పటికీ వరుసగా వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, లోహిత్ (15 బంతుల్లో 30 పరుగులు) అద్భుతమైన ఆటతీరుతో తమ జట్టు కు గౌరవ ప్రదమైన స్కోర్ సాధించాలే ఇన్నింగ్స్ చక్కబెట్టే ప్రయత్నం చేయగా నిర్ణీత పది ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసారు. తదుపరి చేధనకు దిగిన డిజర్ట్ ఈగల్స్ జుట్టును ఓపెనర్ చిన్నా (20 బంతుల్లో 26), వీరబాబు (18 బంతుల్లో 41 పరుగులు) అద్భుత ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆఖరి ఓవర్ లో ఒక బంతిని మిగిల్చి, 5 వికెట్ల తేడాతో విజయం సాధించారు. కాగా 41 పరుగులు, 1 వికెట్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించిన వీరబాబుకు మ్యాన్



ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో విన్నర్, రన్నరప్ జుట్టు లకు బహుమతులు, ప్రైజ్ మనీలను ఎంపీపీ నౌడు వెంకటరమణ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాలలో యువత జూద క్రీడల ఆసక్తి వైపు వెళ్లకుండా ఆరోగ్యం తో పాటు ఆహ్లాదాన్ని కలిగించే క్రీడలపూ దృష్టి నిలపడం అభినందనీయమని, ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు, శివాలయం కమిటీ అధ్యక్షుడు మల్లిడి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి, పారిశ్రామికవేత్త తాడి శ్రీనివాసరెడ్డి, పడాల కమలారెడ్డి లు పాల్గొని క్రీడాకారులకు బహుమతిగా కప్పులను అందించి ప్రోత్సహించారు.

### దళితులకు చెందిన

## మూడు ఇళ్ళు అగ్నికి ఆహుతి

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చిన్నబాబు





**గంగవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గంగవరం మండలం పిడతమామిడి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి మూడు ఇళ్ళు పూర్తిగా కాలిపోవడంతో మూడు కుటుంబాల సభ్యులు నిరాశ్రయులయ్యారు. గంగవరం మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చిన్నబాబు విషయం తెలుసుకుని మానవతా ధృక్పథంతో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి ఆ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం,వంట సామాగ్రి ,కూరగాయలు, నూతన వస్త్రాలు, నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులైన బాధితులకు ప్రభుత్వం అలాగే దాతలు అండగా నిలవాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఏజెన్సీ లో నిరాశ్రాయులైన దళిత కుటుంబాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి న్యాయం చెయ్యాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర్త లాజరు, అడబాల దొరబాబు, మంచాల ప్రసాద్ కుమార్, జూనియర్ డాక్టర్ సందీప్ కిరణ్, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

### కోడిపందేల్లో లక్కీడ్రా..

## బుల్లెట్ బండి సొంతం



**మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** కృష్ణా జిల్లా మచిలీ పట్నంలో కోడి పందేల్లో ఓ వ్యక్తి బుల్లెట్ బండి దక్కించుకున్నాడు. లక్కీ డ్రాలో రూ.2.50 లక్షల విలువ చేసే బైక్‌ను కైవసం చేసుకున్నాడు. మచిలీపట్నం మంగినపూడి బీచ్ రోడ్డులోని ఓ బరిలో నిర్వాహకులు లక్కీ డ్రా తీశారు. ఒక్కో కూపన్ రూ.500కు విక్రయించారు. చివరి రోజు పందేలు ముగిసిన తర్వాత డ్రా తీశారు. ఇందులో ఆకుల సతీష్ అనే వ్యక్తికి బుల్లెట్ బండి వరించింది. సెకండ్ లక్కీ డ్రా విజేతకు డబుల్ డోర్ ఫ్రిజ్ అందజేశారు. మొత్తం ఐదుగురు లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేశారు.

## గోదారోళ్ళ మర్యాద అంటే ఆమాత్రం ఉండాలిగా...

### నదురుబాద గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కుమారుడు వెంకట సతీష్‌కు అత్తమామల మర్యాదలు
### కొత్త అల్లునికి 158 రకాల వంటకాలతో విందు ఏర్పాటు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సంక్రాంతి పండగ అంటే గోదారి జిల్లాలోనే చూడాలి. మూడు రోజుల పాటు జరిగే సందడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనే చెప్పాలి. కాగా సంక్రాంతి పండగకు ఇంటికి వచ్చిన కొత్త అల్లుళ్లకు అదిరిపోయేటట్లు ఆతిథ్యం ఇవ్వడంలో పెట్టింది పేరు. అలాంటి ఘటన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, మూలస్థాన అగ్రహారంలో చోటుచేసుకుంది. రాయవరం మండలం నదురుబాద గ్రామ సర్పంచ్ చింతపల్లి శ్రీనివాసరావు కుమారుడు వెంకట సతీష్ కు వివాహం జరిగిన అనంతరం వచ్చిన మొదటి సంక్రాంతి పండుగకు తన భార్యతో మూలస్థాన అగ్రహారంలోని అత్తారింటికి వెళ్ళగా, అత్తింటి వారి మర్యాదలు ఆసక్తికరంగా నిలిచాయి. సంక్రాంతి పండగకు తొలిసారి వచ్చిన అల్లుడి కోసం 158 రకాల వంటకాలు ఏర్పాటు చేసి అత్తయ్య చంద్రకళ, మామ శ్రీనివాసులు మర్యాదలు చేపట్టారు. పెళ్లయిన తర్వాత తొలి ఏడాది అల్లుడు అత్తారింటికి వస్తే గోదావరి జిల్లాల్లో మర్యాదలు మామూలుగా ఉండవని పలువురు చమత్కరిస్తుండగా, సాధారణంగా కూడా గోదావరి జిల్లాలు మర్యాదలకు కేరాఫ్ అడ్రస్ అని అందుకే గోదావరి అల్లుళ్లు కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని పలువురు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.



# అన్న ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించాలి

**పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బండారు దిశానిర్దేశం**

**సంక్రాంతి సంబరాలు విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. శనివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ మేరకు వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే ఆత్రేయపురం ఉత్సవం, సంక్రాంతి సంబరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యామానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల మంత్రులు సైతం కొనియాడేలా విజయవంతం చేసిన వారందరికీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.అందరి సమిష్టి కృషితో కోనసీమ వైభవం ప్రపంచానికి చాటేలా కృషి చేశారని కొనియాడారు. ఆత్రేయపురం ఉత్సవం, కొత్తపేట ప్రభల తీర్థం మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ వాళు

# ఏమైనా తక్కువా ఏంటి..

**పండక్కి వచ్చిన అల్లుడికి అదిరే ఫీస్ట్..**



నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్త అల్లుడికి అత్తమామలు అరుదైన ఆతిథ్యం అందించారు. తొలిసారి పండుగకు ఇంటికి వచ్చిన అల్లుడికి ఏకంగా 180 రకాల వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. నిజామాబాద్ జిల్లా వర్నిలో కొత్త అల్లుడికి 180 రకాల వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేసి అదుర్స్ అనిపించారు అత్తమామలు. మొదటి సారి సంక్రాంతి పండగకు ఇంటికి వచ్చిన కొత్త అల్లుడికి వెరైటీ వంటకాలతో సర్‌ప్రైజ్ చేసారు. ఏకంగా 180 రకాల వంటకాలువడ్డించారు. ఇంటికి వచ్చిన అల్లుడు ఈ వంటకాలను చూసి మొదట ఆశ్చర్యానికి గురైనా.. తరువాత ఒక పట్టు పట్టాడు. వర్ని మండల కేంద్రానికి చెందిన కాకినాడ రాంబాబు లక్ష్మీ దంపతులు గత నవంబర్‌లో తమ కూతురు నందినిని.. ఈస్ట్ గోదావరి జిల్లాలోని రామచంద్రపురంకు చెందిన సతీష్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. వివాహం తర్వాత మొదటి పండుగ అయిన సంక్రాంతికి అల్లుడు వర్నికి రావడంతో అత్తమామలు వివిధ రకాల వంటకాలతో అల్లుడికి రుచికరమైన విందు ఏర్పాటు చేశారు. పెద్ద అరటి ఆకులో 180 రకాల ఐటమ్స్ పెట్టి అతని ముందు పెట్టారు. ఇన్ని రకాల వంటకాలను చూసి తాను ఎంతో ఆనందానికి గురి అయ్యానని సతీష్ తెలిపారు. ఈ మధురానుభూతిని తాను మరిచిపోలేనన్నారు. గత వారం రోజులుగా వివిధ రకాల వంటకాలను తయారు చేసినట్లు లక్ష్మీ రాంబాబు తెలిపారు. కొత్త అల్లుడికి కొత్త రకాల వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. సహజంగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లో కొత్త అల్లుడికి ఈ రేంజ్ ఆతిథ్యం ఇస్తారు. ఈ ఆంధ్రా అల్లుడు గోదావరి ప్రాంతానికి చెందినవాడు కావడంతో.. అక్కడి పద్ధతికి తగినట్లు ఈ హెవీ ఫీస్ట్ ఏర్పాటు చేశారు.

## నోబెల్ పురస్కారం

# కొందరు వేలం వేస్తే.. ఇంకొందరు అమ్మేశారు

**విశ్వం వాయిస్ న్యూస్ :** నోబెల్ ప్రైజ్.. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవాలని ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది శాస్త్రవేత్తలు, రచయితలు కలలు కంటారు. ఈ అవార్డు అందుకోవడం అత్యంత గౌరవంగా భావిస్తారు. అలాంటి పురస్కారాన్ని వెనెజువెలా విపక్ష నేత మారియా కొరీనా మచాడో.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ఇచ్చేశారు. దీంతో ఇదికాస్తా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే, వచ్చిన 'నోబెల్'ను వదులుకోవడం కొత్తేం కాదు. గతంలో పలువురు గ్రహీతలు అనేక కారణాలతో వాటిని వేలం వేయడం, విక్రయించడం వంటివి చేశారు. ఆ సందర్భాలేంటో చూద్దాం..! 2021లో రష్యా జర్నలిస్టు దిమిత్రి మురాటోవ్ నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. అయితే, ఆ మరుసటి ఏడాదే దాన్ని ఆయన వేలం వేయగా.. రికార్డు స్థాయిలో 103.5 మిలియన్ డాలర్లు పలికింది. ఆ మొత్తాన్ని ఉక్రెయిన్ శరణార్థుల్లో ఉన్న చిన్నారుల సంక్షేమం కోసం యునిసెఫ్‌కు విరాళంగా ఇచ్చారు.

అమెరికా శాస్త్రవేత్త జాన్ నాష్ ఆర్థికశాస్త్రంలో నోబెల్ తీసుకున్నారు. ఆ అవార్డును 2019లో క్రిస్టీస్ ఆక్షన్ సంస్థ వేలం వేయగా.. 7,35,000 డాలర్లు పలికింది. ఈ మొత్తాన్ని జాన్ నాష్ పేరిట ఏర్పాటుచేసిన ట్రస్ట్‌కు ఇచ్చేశారు.

1962లో అమెరికా శాస్త్రవేత్త జేమ్స్ డి.వాట్సన్ వైద్యశాస్త్రంలో నోబెల్ అందుకున్నారు. అయితే, శాస్త్రీయ పరిశోధనల కోసం విరాళాలు సేకరించే క్రమంలో ఆ పురస్కారాన్ని ఆయన విక్రయించగా.. రష్యాకు చెందిన బిలియనీర్ అలిషెర్ ఉస్మనోవ్ కొనుగోలు చేశారు. ఆ పురస్కారాన్ని అలిషెర్ తన వద్ద ఉంచుకోకుండా తిరిగి వాట్సన్‌కే ఇచ్చేశారు ఈ అవార్డు శాస్త్రవేత్త వద్ద ఉండటమే సరైందని నాడు బిలియనీర్ అన్నారు.

1939లో సోవియెట్ యూనియన్ ఫిన్‌లాండ్‌ను ఆక్రమించింది. ఆ సమయంలో ఫిన్‌లాండ్ ప్రజల కోసం విరాళాలు సేకరించేందుకు డెన్మార్క్ శాస్త్రవేత్తలు నీల్స్ బోర్, ఆగస్ట్ క్రోగ్ తమ నోబెల్ పురస్కారాలను వేలం వేశారు. ఈ వేలంలో అవార్డు కొనుక్కున్నవారు కొంతకాలం తర్వాత డెన్మార్క్ మ్యూజియంలకు వాటిని ఇచ్చేశారు.

నీల్స్ బోర్ కుమారుడు ఆగే బోర్ కూడా 1975లో ఫిజిక్స్‌లో నోబెల్ అందుకున్నారు. దాన్ని 2011లో వేలం వేశారు. అయితే, 2019లో ఆయనకు మరోసారి నోబెల్ దక్కడం విశేషం.

నాజీ సానుభూతిపరుడైన నార్వే రచయిత నట్ హామ్సన్‌కు 1920లో నోబెల్ సాహిత్య పురస్కారం దక్కింది. దాన్ని ఆయన రెండో ప్రపంచ యుద్ధం సమయంలో నాజీ జర్మనీ మంత్రి జోసెఫ్‌కు బహుమతిగా ఇచ్చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న మచాడో తన నోబెల్‌ను ట్రంప్‌నకు ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనెజువెలా ప్రజల స్వేచ్ఛ కోసం కృషి చేస్తున్న ట్రంప్‌నకు ఇది గుర్తింపు అని ఆమె పేర్కొన్నారు. ఈ పరిణామాలపై నోబెల్ కమిటీ కూడా స్పందించింది. ఇలా తన పురస్కారాన్ని మరొకరికి ఇవ్వడం చట్టబద్ధం కాదని స్పష్టంచేసింది. నార్వే నోబెల్ ఇనిస్టిట్యూట్, నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం.. ఒకసారి నోబెల్ ప్రకటించిన తర్వాత.. దాని రద్దు, బదిలీ చేయడం లేదా ఇతరులతో పంచుకోవడం కుదరదు. అయితే గ్రహీతలు తమ మెడల్ లేదా నగదు బహుమతిని ఏదైనా చేసుకునే స్వేచ్ఛ ఉంటుంది. కానీ, అధికారికంగా మాత్రం పురస్కారం వారి పేరు మీదే ఉంటుంది.

## ప్రజలతో పాటు క్రీడలతోనూ, సంస్కృతితోనూ

# ఎంపీ హరీష్ బాలయోగి అనుబంధం

**కైట్ ఫెస్టివల్ నుంచి బాస్కెట్‌బాల్ మైదానం వరకు సంక్రాంతి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎంపీ హరీష్**







**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి విస్తృతంగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. సంస్కృతి, క్రీడలు, పండుగల పట్ల తన ప్రత్యేక అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. జిల్లా ఓడలరేవు సముద్ర తీరంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ కు ఎంపీ హాజరై చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సముద్ర తీరానికి వచ్చిన పర్యాటకులు, స్థానికులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. సముద్ర తీరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా రామచంద్రపురం హైస్కూల్‌లో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ ఆల్ ఇండియా, 21వ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌ను ఎంపీ హరీష్ బాలయోగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా, విద్యార్థి దశలో అండర్-19 నేషనల్ టీమ్‌కు సెలెక్ట్ అయిన హరీష్ బాలయోగి, ఎన్నో సంవత్సరాల తర్వాత మళ్లీ బాస్కెట్‌బాల్ మైదానంలో అడుగుపెట్టి కోచ్‌లు, క్రీడాకారులతో కలిసి ఆటలో పాల్గొన్నారు. 15 పాయింట్ల మ్యాచ్‌లో వరుస గోల్‌లతో సాగిన పోటీలో హరీష్ పాల్గొన్న జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాస్కెట్‌బాల్‌పై నాకు ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. కొన్ని కారణాల వల్ల నేషనల్ టీమ్‌లో ఆడలేకపోయాను. జిల్లాలో క్రీడల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాను. క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని తెలిపారు. ఇక రావులపాలెం పెంకులపాటిగరువు వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎంపీ హరీష్ బాలయోగి పాల్గొని ప్రజలతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు పాల్గొన్నారు. మురముళ్ల గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి తో పాటు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, డీసీసీబీ ఛైర్మెన్ తుమ్మల బాబు పాల్గొని గ్రామీణ సంస్కృతికి ప్రత్యేకతను చాటారు. కోలాహలంగా జరిగిన రాష్ట్ర పండుగ జగ్గన్నతోట ప్రభల తీర్థంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిలా అంబాజీపేట మండలం జగ్గన్నతోట ప్రభల తీర్థంలో ఏకాదశ రుద్రుల ప్రభలను దర్శించుకున్న ఎంపీ హరీష్ బాలయోగి. సంక్రాంతి వేడుకలు, క్రీడా కార్యక్రమాలు, ప్రజా కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొనడం ద్వారా ఎంపీ హరీష్ బాలయోగి ప్రజలకు మరింత దగ్గరైన ప్రజాప్రతినిధిగా నిలుస్తున్నారు అనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి పూర్వ విద్యార్థుల అనుభవాలే..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పూర్వ విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థుల అనుభవాలే నేటి విద్యార్థులకు సరైన దారి చూపే దిక్సూచిగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. శనివారం మామిడి కుదురు గోకరాజు గణాధిపతి మెమోరియల్ ఉన్నత పాఠశాలలో 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా పూర్వ విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకునే ఈ తరుణంలో ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు అనుభవాధారిత కెరీర్ మార్గనిర్దేశం చేయవచ్చన్నారు. విద్యార్థుల కెరీర్ అభివృద్ధి కోసం కరపత్రాలు, డిజిటల్ పోర్టల్‌లను ఏర్పాటు చేయాలని సూచించిన కలెక్టర్, పూర్వ విద్యార్థులు తమ కెరీర్ ప్రయాణాన్ని ఒక సమగ్ర డిజిటల్ వేదిక ద్వారా పంచుకోవడం అభినందనీయమన్నారు. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి స్పష్టమైన లక్ష్యాలను నిర్ధారించుకోవడంలో కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పూర్వ విద్యార్థులు మెంటర్లుగా మారి మార్గనిర్దేశం చేయడం భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కెరీర్ డెవలప్‌మెంట్ ప్లాన్ లేకుండా ఉన్నత లక్ష్యాలు సాధ్యం కాదని, ప్రతి విద్యార్థి తన బలాలు, బలహీనతలు, ఆసక్తులను స్వీయ మూల్యాంకనం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సీఎస్ఆర్ నిధుల సహకారంతో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌లను జిల్లా కలెక్టర్ పూర్వ విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఇది గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలక ముందడుగుగా నిలుస్తుందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, పరిపాలన వంటి రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సాధనాలు, భాషా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. ఆన్‌లైన్ కోర్సులు, వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, స్కాలర్‌షిప్‌ల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. వైఫల్యాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు పూర్తి మద్దతుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కెరీర్ డెవలప్‌మెంట్ అనేది కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి, బాధ్యతాయుత పౌరులుగా ఎదగడం కూడా అని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి నవీన్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులే ప్రస్తుత విద్యార్థులకు నిజమైన ప్రేరణ అని అన్నారు. డిజిటల్ యుగంలో కెరీర్ డెవలప్‌మెంట్ సాంకేతికతతో కలిసి సాగాలని, ఈ డిజిటల్ పోర్టల్ పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థుల మధ్య బలమైన బ్రిడ్జ్‌గా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో పి. నాగేశ్వర రావు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. మమ్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "ఫోన్‌పే లింక్ క్లిక్ చేస్తే..

# రూ.5,000 మీ ఖాతాలో పడతాయి"

**పొంగల్ గ్రాండ్ గిఫ్ట్ ప్రోగ్రామ్ నిజమేనా..?**




సంక్రాంతి పండుగను టార్గెట్ చేసుకుని సైబర్ మోసగాళ్లు కొత్త ఎత్తుగడకు పాల్పడుతున్నారు. "ఫోన్‌పే లింక్ క్లిక్ చేస్తే రూ.5,000 మీ ఖాతాలో పడతాయి" అంటూ సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు వైరల్ అవుతున్నాయి. మొదట నమ్మలేదని, కానీ నిజంగానే డబ్బులు వచ్చాయని చెప్పేలా మెసేజ్‌లు ఉండటంతో చాలామంది మోసపోయే ప్రమాదం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

సంక్రాంతి పండుగను టార్గెట్ చేసుకుని సైబర్ మోసగాళ్లు కొత్త ఎత్తుగడకు పాల్పడుతున్నారు. "ఫోన్‌పే లింక్ క్లిక్ చేస్తే రూ.5,000 మీ ఖాతాలో పడతాయి" అంటూ సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు వైరల్ అవుతున్నాయి. మొదట నమ్మలేదని, కానీ నిజంగానే డబ్బులు వచ్చాయని చెప్పేలా మెసేజ్‌లు ఉండటంతో చాలామంది మోసపోయే ప్రమాదం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ తరహా లింకులు పూర్తిగా నకిలీవని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

సంక్రాంతి పండుగ ఆఫర్లు వచ్చాయని ఆసక్తితో లింక్‌ను ఓపెన్ చేస్తే మొబైల్‌లోకి మాల్వేర్ చొరబడుతుంది. ఫోన్‌లో ఉన్న ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత డేటా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లి, క్షణాల్లో ఖాతాలు ఖాళీ అవుతాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండగ వేళ ఎవరూ ఉచితంగా డబ్బులు పంచరని పోలీసులు గుర్తు చేస్తున్నారు. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి యాప్‌లు ఎప్పటికీ లింక్‌ల ద్వారా డబ్బులు ఆఫర్ చేయవని, అలాంటి సందేశాలు వస్తే వెంటనే డిలీట్ చేయాలని సూచిస్తున్నారు.

ఇక సన్నిహితులు ఫార్వార్డ్ చేసిన మెసేజ్ అయినా సరే, నిజమని భావించవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ లింక్‌లను క్లిక్ చేసి డబ్బులు కోల్పోయినవారు చాలా మంది ఉన్నారని గుర్తు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల మాయ ఉచ్చులో పొరపాటున చిక్కుకుంటే, ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైం హెల్ప్ లైన్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. సమయానికి సమాచారం అందిస్తే నష్టాన్ని కొంతవరకు నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు.





# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తాం : చంద్రబాబు





















**కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపుతుంది- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి రాష్ట్రాభివృద్ధిలో భాగం కావాలి**

**గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారుల్ని బెదిరించింది - కూటమి ప్రభుత్వం వేధించదు.. అండగా ఉంటుంది**

**పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ - దేశ కాలుష్యరహిత ఇంధన ప్రయాణంలో కీలక మైలురాయి**

**పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రాన్ని అగ్రపథాన నిపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**ఆ దిశగా వేసిన బలమైన అడుగు ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - ప్రభుత్వాలు మారినా పాలనా విధానాలు స్థిరంగా ఉండాలి**

**కాకినాడలో ఏఎం గ్రీన్ వారి గ్రీన్ ఆమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. “గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుంది. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుంది. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుంది. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉంది” అని సీఎం అన్నారు.

**బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలం: పవన్ కల్యాణ్**

బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. “అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళు _న్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తు?న్నాం. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం” అని పవన్ అన్నారు.

**పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి**

‘ప్రభుత్వాలు, పార్టీలు మారినా పరిపాలనా పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి. గత పాలకులు- రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను బెదిరించి, కోర్టుకు ఈడ్చి నానా ఇబ్బందులుపెట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి అడుగులో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. వారికి అండగా నిలుస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మా ప్రభుత్వం నుంచి పెట్టుబడిదారులకు ఎలాంటి వేధింపులు ఉండవ’ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ని అగ్రగామిగా నిలిపే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశ కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక మైలురాయి అని చెప్పారు. శనివారం కాకినాడలోని వాకలపూడిలో గౌరవ ముఖ్యమంత్రి చ్రంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారితో కలసి ఏఎం గ్రీన్ సంస్థ వారి గ్రీన్ అమ్మోనియా-గ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్లాంట్ నమూనాని పరిశీలించి. యంత్ర పరికరాల పైలాన్ ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం అని గ్రీన్ కో వ్యవస్థాపకులు శ్రీ చలమలశెట్టి అనిల్ గారు నిరూపించారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఈ రోజున ఏఎం గ్రీన్ కంపెనీ స్థాపించారు. కాకినాడలో 495 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 15, 600 కోట్లు పెట్టుబడితో ప్రారంభం అవుతున్న ఈ సంస్థలో 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు రానున్నాయి. 2027 ఏడాది చివరికి తొలి దశ కమిషనింగ్ లక్ష్యంగా, పునరుత్పాదక ఇంధన ఆధారిత శుద్ధ ఇంధన కేంద్రంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. నిర్మాణ దశలో సుమారు 8,000 మందికి, ఆపరేషన్ దశలో సుమారు 1,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, పరోక్షంగా కొన్ని వేల మందికి దీర్ఘకాల ఉపాధి అవకాశాలు సృష్టించే ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వ్యవస్థాపకులు అయినచలమలశెట్టి అనిల్‌కి, మహేష్‌కి అభినందనలు తెలియజేస్తున్నాను.

**క్లీన్ ఎనర్జీ పాలసీతో విధానపరమైన స్పష్టత ఇచ్చాం**

గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. ఆ ప్రయత్నాల్లో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక అడుగు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందుకు ఏఎం గ్రీన్ ఎనర్జీ ముందుకు రావడం ఆనందందాయకం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం వేసిన బలమైన అడుగు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024. ఈ పాలసీ రాష్ట్రాన్ని భవిష్యత్ పునరుత్పాదక ఇంధన సామర్థ్య కేంద్రంగా, పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి హబ్‌గా తీర్చిదిద్దబోతోంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి శుద్ధ ఇంధనాల ఉత్పత్తికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించగలిగితే పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఇప్పటికే కూటమి ప్రభుత్వం విధానపరమైన స్పష్టత ఇచ్చింది. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానం కావాలి. అదే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ విధానం. క్లీన్ ఎనర్జీ పాలసీని సద్వినియోగం చేసుకుంటూ ఈ రోజు ఏఎం గ్రీన్ సంస్థ మన కాకినాడలో దేశంలోనే మొట్టమొదటి మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దేశ కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో చారిత్రక మైలురాయిగా అభివర్ణించవచ్చు.

**గ్రీన్ అమ్మోనియా రాష్ట్ర సుస్థిర అభివృద్ధి సాధనలో బలమైన అడుగు**

ఈ ప్రాజెక్టు పునరుత్పాదక ఇంధన సాయంతో నీటిని ఎలక్ట్రాలిసిస్ చేయడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రక్రియలో వాతావరణంలోని కర్బన ఉద్గారాలను పూర్తిగా క్లీన్ చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక అడుగు. ఏఎం గ్రీన్ సంస్థ ఏడాదికి 0.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా సరఫరా చేసేందుకు జర్మనీకి చెందిన ప్రముఖ ఇంధన సంస్థ ఖఅఱజూవతీ తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇది భారత దేశం నుంచి యూరోపియన్ దేశాలకు జరుగుతున్న తొలి శుద్ధ ఇంధన ఎగుమతి ఒప్పందం. ఈ చారిత్రాత్మక ఒప్పందానికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా ఉండడ మనందరికీ గర్వకారణం. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు దేశ, రాష్ట్ర సుస్థిర అభివృద్ధి సాధనలో బలమైన అడుగు. వ్యవసాయం నుంచి రవాణా వరకు అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు ఇది ఉపయోగపడుతుంది. రవాణా, పారిశ్రామిక, జల రవాణా రంగాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఎరువుల తయారీ, విత్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగాల్లో కర్బన ఉద్గారాలను తగ్గిస్తుంది. క్రూడ్ ఆయిల్ ప్రమేయం లేకుండా ఎరువులు తయారు చేయడం, ఫార్మా, రసాయిన, ప్లాస్టిక్ ఆధారిత పరిశ్రమల్లో ముడి పదార్థంగా గ్రీన్ అమ్మోనియా ఉపయోగపడుతుంది. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా వాతావరణంలో మార్పులను నిలవరించవచ్చు. ఒక్క సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను తగ్గించినా బలమైన మార్పు వస్తుంది. ఉప్పాడలో సముద్ర జలాలు ముందుకు వచ్చేస్తున్నాయంటే అందుకు భూతాపం పెరగడమే కారణం. ఇలాంటివి తగ్గించేందుకు ప్రపంచ దేశాలన్నీ క్రూడ్ ఆయిల్ ప్రమేయంలేని గ్రీన్ ఎనర్జీ తయారికీ పెద్దపీట వేస్తున్నాయి.

**గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది**

గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి ఎన్నో దీర్ఘకాలిక లాభాలు కలగనున్నాయి. ఇది రాష్ట్రాన్ని విద్యుత్ రంగ సంక్షోభం నుంచి బయటపడేస్తుంది. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. కియా లాంటి సంస్థ ప్రతినిధులపై కూడా బహిరంగ బెదిరింపులకు దిగారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పెట్టుబడిదారులకు సహకరిస్తూ.. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తుంద”న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు, ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



















మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# కూటమి ప్రభుత్వ ఆటవిక పాలనకు సాల్మాన్ బలి...

**- మంద సాల్మన్ హత్యను ఖండిస్తూ - జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు సాలి వేణు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**
**- నిరసనలో మార్గాని, చెల్లుబోయిన, తలారి, మేడపాటి, విపర్తి, సాలీ వేణు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరం గోకవరం బస్ స్టాండ్ వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిటీ యస్. సి విభాగం అధ్యక్షులు తిరగాటి దుర్గ ఆధ్వర్యంలో దళిత పార్టీ కార్యకర్త సాల్మన్ హత్య ను నిరసిస్తూ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సాల్మన్ హత్యకు నిరసిస్తూ అతని ఆత్మకు శాంతిని చేకూరాలని ప్రార్థించారు. సాల్మన్ కుటుంబానికి పార్టీ తరపున ఐదు లక్షలు తక్షణమే ఇచ్చేలా ఆదేశాలు జారీచేసిన జగనన్న. ఈ కార్యక్రమానికి హాజరు అయిన జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు, జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ




ఎంపీ మార్గాని భరత్, మాజీ శాసన సభ్యులు తలారి వెంకటరావు, మాజీ రుడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ వేణు గోపాలరావు, జిల్లా యస్.సి.విభాగం అధ్యక్షులు సాలి వేణు తదితరులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఆటవిక చర్యలకు ఒక దళిత కార్యకర్త సాల్మన్ బలి, పాశవికంగా హతమార్చిన టీడీపీ వర్గం. చనిపోయిన సాల్మన్ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం మానవతా దృక్పథంతో నష్టపరిహారం చెల్లించాలని వైయస్సార్ పార్టీ తరపున భరత్ డిమాండ్ చేస్తూ... సామాన్య ప్రజల శాంతి భద్రతలు కాపాడవలసిన ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలను చూస్తూ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఘోరమని తక్షణమే ఈ హత్యకు కారకులైన నేరస్తులను కఠినంగా శిక్షించాలని భరత్ కోరారు, రాష్ట్రంలో మద్యం ఏరులే పారుతుంది, ఇసక మాఫియా, భూ మాఫియా, హత్యలు, మానభంగాలు, బ్లేడ్ మరియు గంజాయి బ్యాచ్లు పెచ్చు మీరిపోతున్నాయని సామాన్య ప్రజలు తమ ప్రాణాలకు భద్రత లేదని వాపోతున్నారని జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొని సాల్మన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

### యువత సంస్కృతి సాంప్రదాయాలపై
# దృష్టి సారించాలి : కంబాల

**క్రీడల ప్రోత్సాహానికి రెండు లక్షలు విరాళం**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీరంగపట్నం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా యువతను అసాంఘిక కార్యక్రమాల నుండి దృష్టిని మలిచి, మన సంస్కృతి సాంప్రదాయాలపై దృష్టి సారించడానికి క్రీడాలను ప్రోత్సహిస్తున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన శ్రీరంగపట్నంలోని మాతృశ్రీ మోదకొండమ్మను దర్శించుకొని, పూజలు నిర్వహించారు.సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలిపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సంక్రాంతి సందర్భంగా అసంఘిక కార్యక్రమాల వైపు వెళ్లకుండా ఉండడానికి క్రీడలను ప్రోత్సహిస్తున్నామని, యువత మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల మెలకువగా ఉంటూ, మన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు.సంక్రాంతి సంబరాలలో క్రీడా పోటీలకు కమిటీ యువతకు 2 లక్షల రూపాయలు విరాళం అందించమన్నారు. గ్రామాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారుల అభివృద్ధికి తాను ఎప్పుడు తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా కంబాలకు గ్రామస్తులు,యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

### హైపర్ ఆదిని మదర్ థెరిసా సేవా సమితి
# 15వ వార్షికోత్సవాలకు ఆహ్వానం పలికిన ఉందుర్తి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి సం బరాల్లో భాగంగా అనపర్తి నియోజకవర్గం పరిధిలో గల వెంకటాపురం గ్రామం లోని జబర్దస్త్ డైరెక్టర్ బోడెం శ్రీనివాస్ స్వగృహ మునకు విచ్చేసిన జబర్దస్త్ ఆర్టిస్ట్ హైపర్ ఆది వారి బృందాన్ని మదర్ తెరిసా సేవా సమితి తరపున వ్యవస్థాపకులు ఉందుర్తి సుబ్బారావు, అధ్యక్షురాలు సంధ్యా నీలిమ తదితరులు కలిసి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 సంవత్సరం సెప్టెంబర్ లో జరిగే మదర్ తెరిసా సేవా సమితి 15వ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా హైపర్ ఆదిని కోరడం జరిగిందని సుబ్బారావు తెలియజేశారు. ఈ సందర్భంగా హైపర్ ఆది మదర్ తెరిసా సేవా సమితి తరపున చేస్తున్న సామాజిక కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్లో జరిగే వార్షికోత్సవ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు అవుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగంపల్లి సొసైటీ డైరెక్టర్ బోడెం రాంబాబు ,శ్రీదేవి డ్రామా కంపెనీ షో మేనేజర్ బోడెం మణికంఠ, అసిస్టెంట్ డైరెక్టర్ డి.ఎస్. వర్ధన్ మదర్ తెరిసా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీరంగపట్నంలో వైభవోపేతంగా
# శ్రీ దేవి గౌరీ శంకర్ల రథోత్సవం

**కర్రి మహాలక్ష్మినాయుడు దంపతులు చీరలు పంపిణీ**

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీరంగపట్నం గ్రామంలో చెరువుగట్టు దేవిచౌక్ వద్ద కొలువైన శ్రీ దేవి గౌరీశంకర్ల రథోత్సవం అశేష భక్తులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో వైభవోపేతంగా నిర్వహించారు.శనివారం శ్రీరంగపట్నంలో శ్రీ దేవి గౌరీ శంకర్ల రథోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని సారే, చీర సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున శ్రీదేవి గౌరీశంకర్ల రథోత్సవంలో పాల్గొని అమ్మవారికి సారే, చీర, పసుపు కుంకుమ, గాజులు సమర్పించారు. విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు శ్రీ దేవి గౌరీ శంకర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి కేంద్రకమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి శ్రీదేవి గౌరీ శంకర్లను దర్శించుకుని, రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు లక్కీ డ్రా ద్వారా కర్రి మహాలక్ష్మి నాయుడు అనూష దంపతుల చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కళలకు నెలవైన శ్రీరంగపట్నం గ్రామంలో శ్రీ దేవి గౌరీశంకర్ల రథోత్సవంతో పాటు పెద్ద ఎత్తున బాణాసంచ కలుస్తూ, వివిధ ఆధ్యాత్మిక సాంస్కృత కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. రథోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పలు జిల్లాల నుండి పెద్ద ఎత్తున విచ్చేసి, శ్రీదేవి గౌరీ శంకర్లను దర్శించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు



తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవి గౌరీశంకర్ల సేవా సంఘం, శ్రీ రామాలయం కమిటీ, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అధికారుల నిర్లక్ష్యానికి
# బలైపోతున్న అపార్ట్మెంట్లు వాంబే గృహాలు

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ సాటిలైట్ సిటీ పరిధిలోని వాంబే గృహాలు (రాజీవ్ గృహాలు) దుర్భర పరిస్థితుల్లో నలుగుతున్నాయని బీజేపీ ఆందోళన వ్యక్తం చేసింది. బిజెపి నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమానికి శాటిలైట్ సిటీ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు, మండల అధ్యక్షులు మట్టా నాగబాబు నేతృత్వంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, మండల నాయకులు కలిసి వాంబే గృహాల ప్రాంతాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ 80 బ్లాకులు, 960 ఫ్లాట్లతో ఉన్న ఈ కాలనీలో అడుగడుగునా సమస్యలే కనిపించాయని బిజెపి నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఐదేండ్లు పూర్తిగా విస్మరించడంతో పరిష్కరించలేని స్తితికి సమస్యలు చేరాయి. బ్లాక్ల వెనుక బిల్డింగ్ల మధ్య దుర్భర వాతావరణం ఉంది. చెత్త పేరుకుపోయి వాటర్ పైపుల నుంచి లీక్ అవుతున్న నీరు

**ప్రజల కష్టాలపై బిజెపి ఘాటైన ప్రశ్న**



కలసి పెద్ద మురుగు కాలువలవలె కనిపిస్తున్నాయి. భరించలేని దుర్వాసన వచ్చి పూర్తిగా శిథిలావస్థకు చేరి, పరిసరాలు తీవ్రంగా దుర్గంధభరితంగా మారాయని పేర్కొన్నారు. పైపుల లీకేజీల వల్ల త్రాగునీరు కలుషితం అవుతుండగా, గోదావరి నీటిని సరఫరా చేయాల్సిన అవసరం అత్యవసరంగా ఉందన్నారు. కొన్ని బిల్డింగ్ల పునాదుల చుట్టూ గోడలు కూలిపోతూ, మట్టి మురుగు కాలువల్లోకి చేరుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. అనేక బ్లాకుల్లో నివాసాలు ఖాళీ అవుతుండటంతో, అక్కడ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అశుభ్రమైన వాతావరణం కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, విషజ్వరాలు ప్రబలుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని బిజెపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందినవారు కావడంతో, తమ సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలను కళ్లారా చూశామని, ఈ దుర్భర పరిస్థితికి బాధ్యులైన అధికారులను నిలదీస్తామని, శాటిలైట్ సిటీ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు బిజెపి వారి అండగా నిలుస్తుందని నాయకులు హామీ ఇచ్చారు. ఉన్నత అధికారులు తక్షణమే ఈ ప్రాంతంలో పర్యటన చేయాలి. బిల్డింగ్ ల మధ్య చెత్త మురుగు తొలగించి సీసీ వర్క్ నిర్వహించాలి. ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం ద్వారా త్రాగునీరు పైప్ లైన్ మరియు మురుగు కాల్వలు మెరుగుపరచాలి. బిల్డింగ్ లు అన్ని ఆధునీకరించాలి. గ్రూప్ హౌస్ మెయింటైనెన్స్పై హౌసింగ్ బోర్డు అవగాహన సమావేశాలు నిర్వహించాలి. పై అన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెం శ్రీనివాస్, మజ్జి సాయి, పబ్బిత్ సతీష్, అన్నబత్తుల సాంబయ్య, కర్రి హరి, అత్తిలి సోమేశ్వరరావు, మిర్బని శివకుమార్ తదితర స్థానిక నాయకులు బిజెపి మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల అర్ధరాత్రి అరెస్టులు
# ప్రజాస్వామ్యంపై దాడి..

**జర్నలిస్టు డెమోక్రటిక్ రైట్స్ ఫోరం తీవ్ర ఖండన - ఎన్టీవీ జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలి**
**- మేడా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జెడిఆర్ఎఫ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జర్నలిస్టులపై తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత విధానాలను జర్నలిస్టు డెమోక్రటిక్ రైట్స్ ఫోరం (జెడిఆర్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నట్లు మేడా శ్రీనివాస స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభమని, అలాంటి జర్నలిస్టులను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా, అర్ధరాత్రి వేళ తీవ్రవాదుల్లా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మహిళా ఐఏఎస్ అధికారి, మంత్రి సంబంధిత వార్త వ్యవహారంలో, సిట్ విచారణ ఇంకా కొనసాగుతున్న దశలోనే ఎన్టీవీ ఇన్పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, సుధీర్లను అరెస్ట్ చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ఐదు రోజుల క్రితం ప్రసారమైన కథనంపై ఇప్పటికే ఎన్టీవీ యాజమాన్యం క్షమాపణలు కూడా తెలిపినప్పటికీ, ఆ తర్వాత కూడా జర్నలిస్టులపై కఠిన చర్యలకు దిగడం ప్రభుత్వ దురుద్దేశాన్ని స్పష్టంగా చూపుతోందని డా. సురేంద్రబాబు అన్నారు. “సిట్పై నిజంగా నమ్మకం ఉంటే, విచారణ పూర్తయ్యాకే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. ముందస్తు అరెస్టులు మీడియా స్వేచ్ఛను హరించడమే” అని ఆయన వ్యాఖ్యానించారు. నిరాధారమైన లేదా అసత్య కథనాలపై ఖండన కోరుకోవడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రతి పౌరుడి హక్కేనని, కానీ అర్ధరాత్రి అరెస్టులు, కుటుంబ సభ్యుల ముందే పోలీస్ దాడులు మీడియాను భయపెట్టే ప్రయత్నంగా మాత్రమే భావించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీవీ జర్నలిస్టులు ముగ్గురూ సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్టులని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వారి పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాంటి వారిని నేరస్థులుగా చూపడం సమాజానికి తప్పు సంకేతాలు పంపుతుందని హెచ్చరించారు. ఈ తరహా చర్యలు కొనసాగితే రేపు ప్రజలకు నిజం చెప్పే ప్రతి గొంతు ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుందని జెడిఆర్ఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.

**జెడిఆర్ఎఫ్ డిమాండ్లు:**

1. ఎన్టీవీ జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్లను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి
2). జర్నలిస్టులపై అర్ధరాత్రి అరెస్టుల సంస్కృతిని వెంటనే నిలిపివేయాలి
3). మీడియా స్వేచ్ఛకు, జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి
4). సిట్ విచారణను పారదర్శకంగా, రాజకీయ ఒత్తిడులు లేకుండా కొనసాగించాలి

మీడియా స్వేచ్ఛను అణిచే ఏ ప్రయత్నాన్నైనా దేశవ్యాప్తంగా తోటి జర్నలిస్టుల సంఘాలతో కలిసి తీవ్రంగా ఎదుర్కొంటామని జర్నలిస్టు డెమోక్రటిక్ రైట్స్ ఫోరం(జెడిఆర్ఎఫ్) స్పష్టం చేసింది.

# రాయవరంలో విరిసిన పాతికేళ్ల స్నేహ పరిమళం

**1995 - 2000 మధ్య చదువుకున్న విద్యార్థుల అపూర్వ కలయిక - గురువులు, స్నేహితులతో సందడి వాతావరణం**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యార్థి దశలో విద్యా బుద్ధులు నేర్పిన గురువులు, చిన్ననాటి స్నేహితులను కలుసుకుని సంబరంతో మురిసిపోయిన సంఘటన మండల కేంద్రమైన రాయవరంలో చోటుచేసుకుంది. స్థానిక శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-2000 మధ్య పాఠశాల విద్యను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యలో పదో తరగతి పూర్తి చేసుకుని, 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాడు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించి, గౌరవిస్తూ వారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదిస్తూ, తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేస్తూ సందడిగా గడిపారు. తదుపరి ఆట పాటలతో ఈ కార్యక్రమం ఆద్యంతం



సందడిగా సాగగా, సుమారుగా 25 సంవత్సరాల తరువాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు భావోద్వేగాలతో కూడిన ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థినీవిద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, ఆవేదనతోనే కార్యక్రమానికి వీడ్కోలు పలికారు.

# ఘనంగా శ్రీకృష్ణపట్నంలో సంక్రాంతి వేడుకలు

**- ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం శ్రీకృష్ణపట్నం గ్రామ సర్పంచ్ కిమిడి శ్రీరామ్ సహకారంతో పెద్ద ఎత్తున సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సాంప్రదాయాలకు అనుగుణంగా మహిళలు ముగ్గుల పోటీలు, గంగి రెద్దు ఆటలు, భోగి మంటలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు అనేక రకాల క్రీడలను మా గ్రామంలో నిర్వహించు కుంటున్నామని,దానిలో భాగంగా కనుమ రోజు నిర్వహించుకుంటున్నామని ఆ పోటీల్లో భాగంగా గెలిచిన విజేతలకు బుల్లెట్ మోటార్ సైకిల్స్, మూడు ప్రాంతాలవారికి ముగ్గుల పోటీల్లో విజేతలకు టాప్ టెన్ గా పెట్టి మూడు గ్రామాల నుంచి 30 మందిన ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరిగిందని. సంక్రాంతికి జరిగే కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా గ్రామంలో ఉన్న అన్ని మా కూటమి నాయకులం కలిసికట్టుగా సమానత్వంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని గ్రామ సర్పంచ్ కిమిడి శ్రీరామ్ తెలిపారు. రామకృష్ణ సంక్రాంతి సందర్భంగా మహిళలకు సాంప్రదాయ క్రీడలు, ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు మగవారికి సాంప్రదాయ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బుల్లెట్లు బహుకరించారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు వీక్షించడానికి అధిక సంఖ్యలో మహిళలు, యువత, చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో ప్రజలు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్‌లో టాప్ ర్యాంక్ కొట్టాలంటే..

## మీ ఫైనల్ ప్రిపరేషన్ ఇలా ఉండాలి!




జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1 పరీక్షలు ఎట్టకేలకు దగ్గరకు వచ్చేశాయ్. ఇప్పటికే విద్యార్థులు పోటాపోటీగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. ఇక పరీక్షలకు 3 రోజులు మాత్రమే ఉన్నాయి. చివరి నిమిషంలో ఒత్తిడికి గురికాకుండా ఈ సమయంలో ఏం చదవాలి? ఒత్తిడి లేకుండా ఎలా ముందుకు సాగాలి? పరీక్షలో విజయం సాధించడాని..

ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1 పరీక్షలు ఎట్టకేలకు దగ్గరకు వచ్చేశాయ్. ఇప్పటికే విద్యార్థులు పోటాపోటీగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. ఇక పరీక్షలకు 3 రోజులు మాత్రమే ఉన్నాయి. చివరి నిమిషంలో ఒత్తిడికి గురికాకుండా ఈ సమయంలో ఏం చదవాలి? ఒత్తిడి లేకుండా ఎలా ముందుకు సాగాలి? పరీక్షలో విజయం సాధించడానికి ఈ సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? అనే విషయాలు జేఈఈ టాపర్లు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

అధిక వెయిటేజ్ టాపిక్స్‌పై మాత్రమే దృష్టి పెట్టాలి

జేఈఈ మెయిన్ 2025లో AIR 1 అయిన సాక్షమ్ జిందాల్ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 332 స్కోర్ సాధించాడు. ప్రస్తుతం IIT బాంబేలో దీవఎష్త్ర చదువుతున్న జిందాల్ చివరి దశ తయారీలో అభ్యర్థులు అనుసరించాల్సిన విజయ మంత్రాన్ని పంచుకున్నాడు. ప్రిపరేషన్ చివర్లో అధిక వెయిటేజ్ ఉన్న టాపిక్స్‌పై దృష్టి పెట్టాలని సూచిస్తున్నాడు. మ్యాథ్స్, కాలిక్యులస్, వెక్టర్స్ అధిక మార్కులు ఇచ్చే టాపిక్స్. వాటికి ఎక్కువ ప్రిపరేషన్ సమయం ఇవ్వాలి. రొటేషన్, ఫ్లూయిడ్ మెకానిక్స్, EMI, కెమిస్ట్రీలో సాల్ట్ అనాలిసిస్, కోఆర్డినేషన్ కెమిస్ట్రీ వంటివి ఫిజిక్స్‌లో ముఖ్యమైన టాపిక్స్. వీటన్నిటి ఎక్కువ ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేయాలి. వీటికి సమయం కేటాయించడం బెటర్. బోర్డు పరీక్షలకు తన సన్నాహక వ్యూహం గురించి మాట్లాడుతూ.. నేను బోర్డు పరీక్షలకు దాదాపు 15 రోజుల ముందు నుంచే ప్రిపరేషన్ ప్రారంభించాను. అలాగే ప్రివియస్ ఇయర్స్ ప్రశ్నపత్రాలను పరిష్కరించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది పేపర్ నమూనాను అర్థం చేసుకోవడానికి, అలవాటు పడటానికి సహాయపడుతుంది. పరీక్ష మొదలవ్వగానే మొదటి దశలోనే అన్ని సులభమైన, మధ్యస్థ ప్రశ్నలను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. చివర్లో మాత్రమే కష్టమైన ప్రశ్నలను పరిష్కరించడానికి సమయం కేటాయించాలి. పరీక్షా సమయంలో ప్రశాంతంగా ఉండటం చాలా ముఖ్యం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సన్నిహితంగా ఉండటం వల్ల విద్యార్థులు ప్రశాంతంగా, ప్రేరణ కలిగి ఉండటానికి సహాయపడుతుంది. స్థిరమైన పునర్విమర్శ ముఖ్యం. చిన్న గమనికల ద్వారా అంశాలను సవరించుకుంటూ ఉండాలని అన్నాడు. జేఈఈ మెయిన్ 2025లో AIR 1 ర్యాంకర్ అయిన రజిత్ గుప్తా జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 332 స్కోర్ చేసాడు. పరీక్షకు సిద్ధం కావడానికి అతని వ్యూహం గురించి చెబుతూ.. **straight and simple** అని చెప్పాడు. నేను నా ఉపాధ్యాయుల సూచనలను స్పష్టంగా పాటించాను. ఏడాది పొడవునా ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యాను. మార్గదర్శకత్వం కోసం నేను అల్లెన్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో కూడా చేరాను. బోర్డు పరీక్షల సమయంలో నేను నా జేఈఈ ప్రిపరేషన్‌ను నిలిపివేసి బోర్డు పరీక్షలపై మాత్రమే దృష్టి పెట్టాను. ప్రిపరేషన్ చివరి దశలో నేను చీజజుాని పూర్తిగా రివిజన్ చేశాను. పాత ప్రశ్న పత్రాలను సాల్వ్ చేశాను.

జేఈఈ మెయిన్ 2026 మొదటి సెషన్ పరీక్షల తేదీలివే

కాగా జేఈఈ మెయిన్ 2026 తొలి విడత పరీక్షలు **BE/BTech** కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పేపర్ 1 పరీక్ష జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జరుగుతుంది. **BArch**, దీ ప్లానింగ్‌లలో ప్రవేశాలు కల్పించే పేపర్ 2బి, పేపర్ 2ఎ పరీక్ష జనవరి 29న జరుగుతుంది. పరీక్షల అనంతరం జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరి 12, 2026 నాటికి ప్రకటిస్తారు. ఇక జేఈఈ మెయిన్ సెషన్ 2 ఏప్రిల్ 1 నుంచి 10 వరకు జరగనుంది. సెషన్ 2 ఫలితాలు ఏప్రిల్ 20 నాటికి వెలువరిస్తారు. జేఈఈ మెయిన్ సెషన్ 2 కోసం రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 2 నుంచి 9 వరకు జరుగుతాయి.

# ఈ ఏడాదిలో రెండు చంద్ర గ్రహణాలు..

## బ్లడ్ మూన్ ఎప్పుడు చూడొచ్చంటే..?



ఈ ఏడాదిలో మొత్తం రెండు చంద్ర గ్రహణాలు జరగనున్నాయి. వీటిలో ఒకటి పూర్తి చంద్ర గ్రహణం కాగా, మరొకటి పాక్షిక చంద్ర గ్రహణం కావడం విశేషం. ఖగోళ శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం, ఈ రెండు గ్రహణాలు కూడా ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది. 2026 సంవత్సరంలో అంతరిక్షంలో అద్భుతాలు చోటు చేసుకోనున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం రెండు చంద్ర గ్రహణాలు జరగనున్నాయి. వీటిలో ఒకటి పూర్తి చంద్ర గ్రహణం కాగా, మరొకటి పాక్షిక చంద్ర గ్రహణం కావడం విశేషం. ఖగోళ శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం, ఈ రెండు గ్రహణాలు కూడా ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది.

**మార్చి 3, 2026: పూర్తి చంద్ర గ్రహణం**

2026 మార్చి 3వ తేదీన పూర్తి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణ సమయంలో చంద్రుడు పూర్తిగా భూమి నీడలోకి ప్రవేశిస్తాడు. దీంతో చంద్రుడు ఎరుపు రంగులో కనిపించనున్నాడు. దీనినే సాధారణంగా "బ్లడ్ మూను అని పిలుస్తారు. ఈ పూర్తి చంద్ర గ్రహణం ఆసియా, యూరప్, ఆస్ట్రేలియా, పసిఫిక్ ప్రాంతాలు సహా ప్రపంచంలోని విస్తృత ప్రాంతాల్లో దర్శనమివ్వనుంది. భారతదేశంలో కూడా ఈ గ్రహణం రాత్రి వేళ కనిపించే అవకాశం ఉందని ఖగోళ నిపుణులు చెబుతున్నారు. పూర్తి చంద్ర గ్రహణాన్ని కళ్లతో నేరుగా చూడవచ్చు. దీనికి ప్రత్యేక రక్షణ కళ్లద్దాలు అవసరం ఉండవు.

**ఆగస్టు 28, 2026: పాక్షిక చంద్ర గ్రహణం**

ఈ సంవత్సరంలోనే ఆగస్టు 28వ తేదీన పాక్షిక చంద్ర గ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణంలో చంద్రుని ఒక భాగం మాత్రమే భూమి నీడలోకి వెళ్తుంది. అందువల్ల చంద్రుడి ఒక వైపు మసకబారినట్లుగా కనిపిస్తుంది. ఈ భాగస్వామ్య(పాక్షిక) చంద్ర గ్రహణం అమెరికా, యూరప్, ఆఫ్రికా, పాశ్చాత్య ఆసియా ప్రాంతాల్లో కనిపించే అవకాశం ఉంది. అయితే ఇది పూర్తి గ్రహణంలా బ్లడ్ మూన్ రూపంలో కనిపించదు.

**చంద్ర గ్రహణం అంటే ఏమిటి?**

భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే సరళ రేఖలోకి వచ్చినప్పుడు, చంద్రుడు భూమి నీడలోకి ప్రవేశిస్తే.. దాన్ని చంద్ర గ్రహణం అంటారు. చంద్రుడు పూర్తిగా నీడలోకి వెళ్తే.. పూర్తి చంద్ర గ్రహణం, కొంత భాగం మాత్రమే నీడలో ఉంటే.. పాక్షిక చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. చంద్ర గ్రహణాలను సాధారణంగా కళ్లతో చూడవచ్చు. ఇవి సూర్య గ్రహణాల్లా కంటి చూపుకు హాని కలిగించవు.

# ఢిల్లీలో హై అలర్ట్.. రిపబ్లిక్ డే వేళ ఉగ్రముప్పు..

## భద్రతాదళాల మాక్ డ్రిల్..

ఒకవైపు దేశమంతా మువ్వన్నెల పండుగకు ముస్తాబవుతుంటే.. పొరుగు దేశాల నుంచి ఉగ్రకుట్రలు ఆందోళన కలిగిస్తున్నాయి. గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని ఖలిస్తానీ, బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థలు దాడులకు పాల్పడే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా అప్రమత్తమైంది. దేశం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న వేళ ఉగ్రవాద సంస్థలు అలజడి సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్తానీ సానుభూతిపరులు, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర ముఠాలు ఢిల్లీతో పాటు దేశంలోని ప్రధాన నగరాలను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని నివేదికలు రావడంతో భద్రతా దళాలు అత్యంత అప్రమత్తమయ్యాయి. విదేశాల్లో తలదాచుకుంటున్న ఖలిస్తానీ రాడికల్ కార్యకర్తలు, స్థానిక గ్యాంగ్‌స్టర్లతో చేతులు కలపడం ఇప్పుడు భద్రతా సంస్థలకు సవాలుగా మారింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ-చీజ=, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాల్లోని నేరస్థులను విదేశీ ఉగ్రవాద సంస్థలు తమ పావులుగా వాడుకుంటున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. దేశ అంతర్గత భద్రతను అస్థిరపరిచేందుకు ఈ టెర్రర్-గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్ ప్రయత్నిస్తోందని అధికారులు స్పష్టం చేశారు.

సున్నిత ప్రాంతాల్లో పోలీసుల మాక్ డ్రిల్స్

ఉగ్ర ముప్పు నేపథ్యంలో ఉత్తర ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. అత్యంత రద్దీగా ఉండే, సున్నితమైన ప్రాంతాల్లో భద్రతా సంసిద్ధతను అంచనా వేయడానికి నాలుగు ప్రధాన మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఎర్రకోట, **ISBT** కాశ్మీరీ గేట్, చాందినీ చౌక్, ఖారీ బావోలీ, సదర్ బజార్, మెట్రో స్టేషన్లు వంటి ప్రదేశాల్లో ఉగ్రవాద వ్యతిరేక చర్యలను బలోపేతం చేయడం, అత్యవసర సమయంలో ప్రజలు, ఏజెన్సీలు ఎలా స్పందించాలో అవగాహన కల్పించారు.



కనువిందు చేయనున్న 30 శకటాలు..

మరోవైపు కర్తవ్య పథ్‌లో జరగనున్న గణతంత్ర పరేడ్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది పరేడ్‌లో సుమారు 30 శకటాలు భారత్ యొక్క సాంస్కృతిక వైభవాన్ని, అభివృద్ధిని చాటిచెప్పనున్నాయి. స్వేచ్ఛ మంత్రం - వందేమాతరం, శ్రేయస్సు మంత్రం-స్వావలంబన భారతదేశం థీమ్‌తో ఈ వేడుకలు జరగనున్నాయి. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది వేడుకలను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేయడంతో పాటు డ్రోన్ల సంచారంపై నిషేధం విధించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### సురక్షితంగా చేరిన

# ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులు..

## ఢిల్లీకి చేరిన మొదటి బ్యాచ్..!

ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు, వేలాది మంది మరణాలు, అమెరికా సైనిక బెదిరింపుల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి భారీ ఆపరేషన్‌కు సిద్ధమైంది. శుక్రవారం (జనవరి 16) రాత్రి ఆలస్యంగా, భారతీయ పౌరుల మొదటి బ్యాచ్‌ను ప్రత్యేక విమానంలో టెహ్రాన్ నుండి ఢిల్లీకి తీసుకువచ్చారు. దీంతో అమ్రోహా, సంభాల్, బిజ్నోర్ నుండి బంధువులు వారిని స్వీకరించడానికి ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇరాన్ నుండి తిరిగి వస్తున్న ప్రయాణికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. "కుటుంబంతో తీర్థయాత్ర కోసం టెహ్రాన్‌కు వెళ్ళింది. అల్లర్లు అక్కడ గందరగోళం సృష్టిస్తున్నారు. కానీ మాకు ఎటువంటి భయం లేదు. ఈ గందరగోళానికి కారణం ఇరానియన్లు కాదు, బయటి వ్యక్తులు" అని అన్నారు. "మేము మా వాళ్లతో మాట్లాడాము. వారందరూ సురక్షితంగా ఉన్నారు. అక్కడ చిక్కుకున్న వారిని తరలించినందుకు భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. రాయబార కార్యాలయం భారతీయులకు పూర్తి మద్దతును అందిస్తోంది" అని తిరిగి వస్తున్న ప్రయాణికులు తెలిపారు. ఇరాన్‌లో ప్రస్తుతం వాతావరణం ప్రశాంతంగా ఉందని ప్రయాణికులు తెలిపారు. అయితే, మీడియా చూపినట్లుగా నిరసనలు కొనసాగుతున్నాయి. రెండు పార్టీలు ఉన్నాయి. ఒకటి రెజా పెహ్లవి నేతృత్వంలో.. మరొకటి ఖమేనీ నేతృత్వంలో నిరసనలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. దహనాలు, వాహనాలు తగలబెట్టబడుతున్నాయని ఇరాన్ నుంచి వచ్చిన భారతీయులు చెబుతున్నారు. పరిస్థితిని మరింత తీవ్రతరం చేయడానికి భారీ ప్రయత్నం జరుగుతోందంటున్నారు. ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. రెండు మూడు రోజుల్లో ఇంటర్నెట్ సేవ పూర్తిగా పునరుద్ధరించడం జరుగుతుందంటున్నారు. ఈ సమయంలో, ISD కాల్స్ కూడా పూర్తిగా నిలిచిపోయాయి. రోజుల తరబడి కమ్యూనికేషన్ తెగిపోయిందని అన్నారు. తమను తిరిగి తీసుకురావడానికి ప్రభుత్వం చేసిన కృషికి ప్రయాణికులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం అక్కడ భయానక వాతావరణం ఉంది. అక్కడ పరిస్థితి అంత దారుణంగా లేదని, మీడియా దానిని అతిశయోక్తిగా చెబుతోందని మరో ప్రయాణీకుడు తెలిపారు. వారు తిరుగు ప్రయాణానికి ఇప్పటికే విమానాన్ని బుక్ చేసుకున్నారు. అక్కడి భారత రాయబార కార్యాలయంతో మాట్లాడి వారి కుటుంబాలకు సమాచారం అందించారు. ఎటువంటి భయం లేదంటున్నారు. మరోవైపు, తదుపరి నోటీసు వచ్చేవరకు ఇరాన్‌కు ప్రయాణాన్ని నివారించాలని న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ భారతీయులకు గట్టిగా సూచించింది. ఇప్పటికే దేశంలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని, నిరసనలు, ప్రదర్శనలకు దూరంగా ఉండాలని కోరుతూ జనవరి 5న జారీ చేసిన సలహాను పునరుద్ఘాటించింది. ఇరానియన్ రియాల్ విలువ గణనీయంగా తగ్గడంపై డిసెంబర్ 28న టెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్‌లో అశాంతి ప్రారంభమైంది. తరువాత దేశవ్యాప్తంగా వ్యాపించింది. తీవ్రమైన నీటి కొరత, విద్యుత్తు అంతరాయాలు, పెరుగుతున్న నిరుద్యోగం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వంటి బహుళ సంక్షోభాల తర్వాత కరెన్సీ క్షీణత ఏర్పడింది.

# విండోస్ 11 వినియోగదారులకు పెద్ద ముప్పు.. కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ..!

మీరు విండోస్ 10 లేదా విండోస్ 11 ఉపయోగిస్తుంటే, మీరు సైబర్ దాడికి గురయ్యే ప్రమాదం ఉంది. రెండింటిలోనూ భద్రతా లోపాలు ఉన్నట్లు తేలింది. దీనివల్ల సున్నితమైన సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా, ప్రభుత్వ సంస్థ, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, సైబర్ భద్రతా హెచ్చరికను జారీ చేసింది.మీరు విండోస్ 10 లేదా విండోస్ 11 ఉపయోగిస్తుంటే, మీరు సైబర్ దాడికి గురయ్యే ప్రమాదం ఉంది. రెండింటిలోనూ భద్రతా లోపాలు ఉన్నట్లు తేలింది. దీనివల్ల సున్నితమైన సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా, ప్రభుత్వ సంస్థ, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, సైబర్ భద్రతా హెచ్చరికను జారీ చేసింది. ఈ హెచ్చరిక వ్యక్తిగత వినియోగదారులు, వారి రోజువారీ కార్యకలాపాల కోసం విండోస్ -ఆధారిత వ్యవస్థలను ఉపయోగించే సంస్థలకు వర్తిస్తుందని కేంద్ర పేర్కొంది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ **CERT-In** ప్రకారం, గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్‌ను రెండర్ చేయడానికి ఉపయోగించే మైక్రోసాఫ్ట్ విండోస్ డెస్క్‌టాప్ విండో మేనేజర్ కాంపోనెంట్‌లో ఒక తప్పు ఉన్నట్లు గుర్తించారు. ఈ కాంపోనెంట్‌లోని కొన్ని మెమరీ వస్తువులు సరిగ్గా నిర్వహించటం




లేదు. ఇది ఈ భద్రతా ముప్పునకు దారితీస్తుంది. ఈ దుర్బలత్వం స్థానిక దాడి చేసేవారు సిస్టమ్ మెమరీ నుండి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడానికి వీలు కల్పిస్తుంది. ఈ లోపం ఔఅఅసశీఎం 10 వెర్షన్లు 1607, 1809, 21హెచ్2, 22హెచ్2, **Windows** 11 వెర్షన్లు 23హెచ్2, 24హెచ్2, 25హెచ్2 లను ఉపయోగించే వినియోగదారులను బెదిరిస్తుంది.

**CERT-In** ఈ భద్రతా లోపాన్ని తీవ్రమైన ముప్పుగా వర్గీకరించలేదు. కానీ ఇది సున్నితమైన డేటాను దొంగిలించి, పెద్ద సైబర్ దాడులను ప్రారంభించవచ్చన్న అనుమానం వ్యక్తం చేసింది. ఈ మొత్తం భద్రతను ప్రమాదంలో పడేయవచ్చు. ఈ నేపథ్యంలో, ఏజెన్సీ వినియోగదారులకు భద్రతా అప్‌డేట్లను ఆలస్యం చేయకుండా ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించింది. ఈ లోపాలను పరిష్కరించడానికి మైక్రోసాఫ్ట్ భద్రతా ప్యాచ్‌లను విడుదల చేసింది. వీటిని సైబర్ దాడుల నుండి రక్షించడానికి ఇన్‌స్టాల్ చేయవచ్చు. సెక్యూరిటీ అప్‌డేట్ కోసం వినియోగదారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, వారి వ్యవస్థలను తాజాగా ఉంచుకోవాలని ప్రోత్సహించింది. ఇది సైబర్ దాడుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

బిజినెస్ వాయిస్

# సొంతూరిలోనే సింపుల్ వ్యాపారం..

## నెలకు రూ.లక్ష పక్కా.. స్టార్ట్ చేస్తే తిరుగుండదిక..



ఉద్యోగం కోసం ప్రయత్నించి.. ప్రయత్నించి.. విసిగిపోయారా.? జాబ్ రాలేదని బాధపడకండి.! ఈ ట్రెండింగ్ బిజినెస్ స్టార్ట్ చేశారంటే.. తక్కువ పెట్టుబడి.. నెలకు లక్షల్లో ఆదాయం వస్తుంది. అదేంటంటే.? ఓ సారి చెక్ చేయండి. ఆ వివరాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా మరి. ఉద్యోగం రాలేదని బాధపడుతున్నారా.? అయితే టెన్షన్ పడకండి.! మీ సొంతూరిలోనే చక్కటి వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు. ఈ వ్యాపారంతో ప్రతీ నెలా రూ. 1 లక్ష ఆదాయం పొందొచ్చు. తక్కువ పెట్టుబడితో దీన్ని మొదలుపెట్టొచ్చు. ఇప్పుడిదే ట్రెండింగ్ బిజినెస్. ఆ వ్యాపారం మరేదో కాదు.. ఫుడ్ బిజినెస్. రుచికరమైన ఆహారంతో అధిక ఆదాయాన్ని ఆర్జించవచ్చు. వివరాల్లోకి వెళ్తే.. ఉద్యోగం దొరకలేదని ఫీల్ అవ్వకండి.. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం సంపాదించుకునేందుకు మంచి బిజినెస్ ఇది. అదే ఫుడ్ బిజినెస్. మీరు ఈ మధ్యకాలంలో ప్రతీ సెంటర్‌లోనూ బైక్‌పై టిఫిన్స్ చూస్తూనే ఉంటారు. అలాంటి మొబైల్ టిఫిన్ సర్వీసును మీరు స్టార్ట్ చేయవచ్చు. రుచి, పరిశుభ్రత, ఇంటిలో చేసిన ఆహారాన్ని నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లవచ్చు. బైక్ సాయంతో నడిచే ఈ మొబైల్ టిఫిన్ సర్వీసును ఎలా స్టార్ట్ చేయాలో ఇప్పుడు చూసేద్దాం. ఈ బిజినెస్ విషయానికొస్తే.. ఒక్క ప్లేట్ టిఫిన్ రూ. 30గా నిర్ణయిస్తే.. రోజుకు 200 ప్లేట్ల టిఫిన్‌ను అమ్మితే.. రోజువారీ ఆదాయం కింద రూ. 6 వేల వరకు వస్తుంది. అలా మంత్లీ లెక్కలు చూస్తే నెలకు రూ. 1.8 లక్షలు వస్తాయి. నెలవారీ ఖర్చులు రూ. 80 వేలు అంచనా వేసి.. దాన్ని తీసేస్తే నెలకు నికర లాభం రూ. 1 లక్ష వరకు వస్తుందని అంచనా. ఏడాదికి రూ. 12 లక్షల లాభాన్ని ఆర్జించవచ్చు. ఫుడ్ బిజినెస్ నచ్చేవారికి, సొంతంగా వ్యాపారం స్టార్ట్ చేసేవాళ్లకు ఇదొక అద్భుతమైన ఆప్షన్.

# ప్రపంచంలో ఎవరి దగ్గర ఎక్కువ బంగారం ఉంది..?

బంగారం కోసం ప్రపంచ దేశాలన్నీ పరుగులు పెడుతున్నాయి. ప్రధానంగా భారతీయులకు బంగారం అంటే ఓ ప్రత్యేక సెంటిమెంట్. అయితే ఒకవైపు సామాన్యుడు పెరుగుతున్న ధరలను చూసి బెంబేలెత్తుతుంటే, మరోవైపు అగ్రరాజ్యాలు వేల టన్నుల బంగారాన్ని తమ ఖజానాల్లో దాచుకుంటున్నాయి. ఇంతకీ ప్రపంచంలో ఎవరి దగ్గర ఎక్కువ బంగారం ఉంది..? ఈ పసిడి వేటలో భారతదేశం ఎక్కడ ఉంది అనేది తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా ఒక నిశ్శబ్ద విప్లవం జరుగుతోంది. సామాన్యులు పెరుగుతున్న బంగారం ధరలను చూసి ఆందోళన చెందుతుంటే శక్తివంతమైన దేశాల కేంద్ర బ్యాంకులు మాత్రం గుట్టుచప్పుడు కాకుండా తమ ఖజానాలను పసిడితో నింపేస్తున్నాయి. ఇది కేవలం పెట్టుబడి మాత్రమేనా..? లేక ప్రపంచాన్ని వణికించబోయే ఏదో పెద్ద విపత్తుకు ఇది సన్నాహమా?. మాజీ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ అలాన్ గ్రీన్‌స్పాన్ అన్నట్లు.. డిజిటల్ కరెన్సీలు, కాగితపు నోట్లపై నమ్మకం తగ్గినప్పుడు ప్రపంచం మొత్తం ఆశ్రయించే ఏకైక సురక్షిత తీరం బంగారం. అందుకే దేశాలు తమ ఆర్థిక భద్రత కోసం, కరెన్సీ విలువను కాపాడుకోవడం కోసం అధికారిక బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయి.

ప్రపంచ పసిడి రారాజులు ఎవరు?

వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా లెక్కల ప్రకారం, ప్రపంచంలోనే అత్యధిక బంగారు నిల్వలు ఉన్న దేశాల జాబితా

- అమెరికా - 8,100o టన్నులు
- జర్మనీ - 3,300 టన్నులు
- ఇటలీ & ఫ్రాన్స్ - 2,400 - 2,500 టన్నులు
- రష్యా - చైనా - 2,300 టన్నులు
- భారతదేశం - 800 - 900 టన్నులు

డాలర్‌కు చెక్.. బంగారం వైపు మొగ్గు

ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి. పాశ్చాత్య దేశాల ఆంక్షల నుండి తప్పించుకోవడానికి రష్యా డీ-డాలరైజేషన్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. చైనా కూడా తన వద్ద ఉన్న యూఎస్ ట్రెజరీ బాండ్లను తగ్గించుకుంటూ బంగారాన్ని పోగుచేస్తోంది. హంగేరీ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ చెప్పినట్లుగా.."బంగారం ఇప్పుడు లాభాల కోసం కాదు, జాతీయ వ్యూహం కోసం."

ధరలు ఎందుకు ఆకాశాన్ని తాకుతున్నాయి?

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి.



భౌగోళిక ఉద్రిక్తతలు: రష్యా-ఉక్రెయిన్, పశ్చిమాసియా ఘర్షణలు పెట్టుబడిదారులను సురక్షితమైన బంగారం వైపు నడిపిస్తున్నాయి.

మాంద్యం భయాలు: ఆర్థిక వ్యవస్థలు ఒడిదుడుకులకు లోనైనప్పుడు పసిడి రక్షణ కవచంలా పనిచేస్తుంది.

కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు: 2022-23లో రికార్డ్ స్థాయిలో బ్యాంకులు 1000 టన్నులకు పైగా బంగారాన్ని కొనడం వల్ల డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయి.

భారతదేశం ఎక్కడ ఉంది?

భారతదేశానికి బంగారం పట్ల ఉన్న ప్రేమ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. అయితే మన వద్ద ఉన్న 800-900 టన్నుల అధికారిక నిల్వలు, మన జనాభా, ఆర్థిక అవసరాలతో పోలిస్తే తక్కువేనని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్ బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది తప్ప ఉత్పత్తి చేయదు. ధర పెరిగే కొద్దీ మన దిగుమతి బిల్లు పెరిగి, రూపాయిపై ఒత్తిడి పడుతుంది. ప్రజలు భౌతిక బంగారం కొనే బదులు గోల్డ్ బాండ్లు, ఈటీఎఫ్‌ల (ఇంటీ) వైపు మళ్లాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. దీనివల్ల దేశ విదేశీ మారక నిల్వలు ఆదా అవుతాయి. బంగారం ఇకపై కేవలం అలంకరణ వస్తువు కాదు. అది ఒక భౌగోళిక రాజకీయ ఆయుధం. అమెరికా నుండి చైనా వరకు అగ్రరాజ్యాలన్నీ రాబోయే ఆర్థిక తుఫాను కోసం సిద్ధమవుతున్నాయి. మరి ఈ పసిడి రేసులో భారత్ తన వ్యూహాన్ని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందా? సామాన్యుడి సెంటిమెంట్‌ను దేశ ఆర్థిక శక్తిగా మార్చడంలో మనం ఎంతవరకు విజయం సాధిస్తాం అన్నదే ఇప్పుడు మిగిలి ఉన్న ప్రశ్న.

# వారెవ్వా అదిరే బైక్.. ఎక్కువ మైలేజ్..

## చాలా తక్కువ ధర.. సూపర్ స్టైల్‌తో పల్సర్ 125 నియాన్..



పల్సర్ అంటేనే క్రేజ్.. ఆ బ్రాండ్ అంటేనే పవర్.. అయితే పల్సర్ కొనాలంటే లక్షలు ఖర్చు చేయనక్కర్లేదు. కేవలం సామాన్యుల కోసం, కాలేజీ స్టూడెంట్స్ స్టైల్ కోసం బజాజ్ ఒక అదిరిపోయే ఆప్షన్ తీసుకొచ్చింది. అదే బజాజ్ పల్సర్ 125 నియాన్. తక్కువ ధరలో స్పోర్టీ లుక్, అదిరిపోయే మైలేజ్ ఇచ్చే ఈ బైక్‌కు సంబంధించిన వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. నేటి కాలంలో బైక్ అనేది కేవలం అవసరం మాత్రమే కాదు.. యువతకు అదొక స్టైల్ స్టేట్‌మెంట్. ముఖ్యంగా పల్సర్ బ్రాండ్ అంటే భారతీయ కుర్రాళ్లలో ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. అయితే పల్సర్ సిరీస్ బైక్‌లు కొనాలంటే భారీగా ఖర్చు చేయాలని చాలామంది భావిస్తారు. అలాంటి వారి కోసమే బజాజ్ పల్సర్ 125 నియాన్ సింగిల్ సీట్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. తక్కువ బడ్జెట్, అదిరిపోయే మైలేజీతో ఈ బైక్ మార్కెట్లో హాట్ కేకులా అమ్ముడవుతోంది.

ధర -బడ్జెట్

పల్సర్ 125 నియాన్ యొక్క అతిపెద్ద ప్లస్ పాయింట్ దాని ధర. ఎక్స్-షోరూమ్ ధర: సుమారు రూ. 79,048 నుంచి ప్రారంభమవుతుంది. ఆన్-రోడ్ ధర మీ నగరాన్ని బట్టి సుమారు రూ. 85,633 నుంచి రూ. 92,414 మధ్య ఉంటుంది. లక్ష రూపాయల లోపు బడ్జెట్‌లో ప్రీమియం స్పోర్టీ లుక్ కావాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.

ఇంజన్ సామర్థ్యం - పెర్ఫార్మెన్స్

ఈ బైక్‌లో బజాజ్ తన సిగ్నేచర్ టెక్నాలజీని ఉపయోగించింది. 124.4 సీసీ ఎయిర్-కూల్డ్ డీటీఎస్-ఐ ఇంజన్, 11.8 బ్రేక్ హార్స్ పవర్, 10.8 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. గంటకు గరిష్టంగా 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. సిటీ ట్రాఫిక్‌లో సులభంగా దూసుకుపోవడానికి హైవేపై స్మూత్ రైడింగ్ కోసం ఇది పర్ఫెక్ట్‌గా ఉంటుంది.

మైలేజ్: పెట్రోల్ ఖర్చుకు చెక్

సాధారణంగా స్పోర్ట్స్ లుక్ బైక్‌లు మైలేజీ తక్కువ ఇస్తాయనే భయం ఉంటుంది. కానీ ఈ పల్సర్ 125 లీటరకు 50 నుండి 57 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. దీని 11.5 లీటర్ల ట్యాంక్‌ను ఒకసారి ఫుల్ చేస్తే, సుమారు 550 నుండి 600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. అంటే ఆఫీసుకి వెళ్లేవారికి పెట్రోల్ భారం తగ్గించుకోవాలనుకునే వారికి ఇది సరైన తోడు.

హై-టెక్ ఫీచర్లు - సేఫ్టీ

తక్కువ ధర అయినప్పటికీ, ఫీచర్ల విషయంలో బజాజ్ ఎక్కడా రాజీ పడలేదు. సెమీ డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, ముందు భాగంలో 240 ఎంఎం డిస్క్ బ్రేక్, యాంటీ-స్కిడ్ టెక్నాలజీతో కూడిన సేఫ్టీ సిస్టమ్, గుంతల రోడ్లపై కూడా కుదుపులు తెలియకుండా నైట్రోక్స్ షాక్ అబ్జార్బర్స్ అమర్చారు. సురక్షిత ప్రయాణం కోసం ట్యూబ్‌లెస్ టైర్లు ఉన్నాయి.

ఎవరికి సూట్ అవుతుంది?

మీరు ఒక కాలేజీ స్టూడెంట్ అయినా లేదా రోజువారీ ఆఫీస్ పనుల కోసం సిటీలో తిరిగే ఉద్యోగి అయినా.. తక్కువ మెయింటెనెన్స్, అద్భుతమైన రీసేల్ వాల్యూ ఇచ్చే ఈ బైక్ మీకు బెస్ట్ ఛాయిస్. పల్సర్ బ్రాండ్ వాల్యూతో పాటు పాకెట్ ఫ్రెండ్లీ ధరలో ఈ బైక్ ఇప్పుడు అందరికీ అందుబాటులో ఉంది. స్టైల్, పవర్, మైలేజ్.. ఈ మూడు కలగలిసిన ప్యాకేజీనే బజాజ్ పల్సర్ 125 నియాన్. లక్షలోపు బడ్జెట్‌లో బైక్ కొనాలనుకునే వారు కచ్చితంగా బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు.

# అమేజింగ్.. జింగ్.. జింగ్.!

## ఓ మిడిల్ క్లాస్ వ్యక్తి 5 ఏళ్లలో కోటీశ్వరుడిగా మారొచ్చు.. లాటరీ టికెట్ కాదు

రాబోయే బడ్జెట్‌లో రైల్వేకు కేటాయింపులు భారీగా ఉంటాయని చర్చలు సాగుతున్నాయ్. రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి, వందేభారత్ రైళ్లు, ప్రైవేట్ రైళ్ల రాకతో 2026లో ఈ రంగంలో గణనీయమైన వృద్ధికి అంచనా. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి లుక్కేయండి. రాబోయే బడ్జెట్‌లో రైల్వేకు కేటాయింపులు భారీగా ఉంటాయని చర్చలు సాగుతున్నాయ్. బడ్జెట్‌లో రైల్వేకు కేటాయింపులు గణనీయంగా పెరిగే అవకాశం ఉండటంతో, ఈ రంగంలోని స్టాక్స్‌పై పెట్టుబడిదారుల దృష్టి సారిస్తున్నారు. భవిష్యత్తులో రైల్వే రంగంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుని అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వందేభారత్ రైళ్లు, ట్రాక్‌ల ఆధునీకరణ, రైల్వే స్టాట్‌ఫామ్‌ల అభివృద్ధి, ప్రైవేట్ రైళ్ల రాకతో ఈ రంగం వృద్ధికి తోడ్పడుతున్నాయి. 2026-27 నాటికి భారత రైల్వే రూపురేఖలు పూర్తిగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక పెట్టుబడికి అనుకూలమైన కొన్ని రైల్వే స్టాక్స్‌ను బిజినెస్ నిపుణులు సూచిస్తున్నారు. జూపిటర్ వాగన్స్, రైల్‌టెల్, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్‌ఎఫ్‌సీ), రైల్ వికాస్ నిగమ్, టిటాగర్ రైల్, బీఈఎమ్ఎల్, టెక్స్‌మో రైల్, ట్రాన్స్‌జిల్ లైటింగ్, ఐఆర్‌సీటీసీ లాంటి కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ కంపెనీలు రైల్వే రంగానికి అవసరమైన బోగీలు, ఫైనాన్సింగ్, మౌలిక సదుపాయాల కల్పన, సిగ్నలింగ్ వ్యవస్థలు, ఇంజిన్లు లాంటి వివిధ సేవలను అందిస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వ విధానాలు ఈ స్టాక్స్‌పై గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తాయి. దీర్ఘకాలిక లక్ష్యాలతో పెట్టుబడి పెట్టాలనుకునేవారు ఈ కంపెనీల పనితీరును పరిశీలించాలని సూచిస్తున్నారు. కాగా, ఏదైనా స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలంటే.. ముందుగా ఆర్థిక నిపుణుడి సలహాలు తీసుకోవడం ముఖ్యమని అంటున్నారు.

# లక్షల జీతం వచ్చే జాబ్‌ను వదులుకుని..

## సొంత కంపెనీతో దేశ స్థాయిలో గుర్తింపు..
## ఈమె సక్సెస్ స్టోరీ వింటే వావ్ అనాల్సిందే..

కార్పొరేట్ ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఆమెకు సంతృప్తి ఇవ్వలేదు. ఏదైనా వ్యాపారం ప్రారంభించి వేలమందికి ఉపాధి కల్పించాలనేది ఆమె ఆశ. చివరికి ఆమె అనుకున్నది సాధించింది. తత్విక్ ఆయుర్వేద అండ్ వెల్నెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రింజిమ్ సైకియా సక్సెస్ స్టోరీ ఇప్పుడు చూద్దాం. కార్పొరేట్ ఉద్యోగాన్ని సైతం వదులుకుని సొంత వ్యాపారం మొదలుపెట్టి సక్సెస్ అయిన ఎంతోమంది విజయగాథలు మనం వింటూ ఉంటారు. అదే బాటలో నడిచి విజయం సాధించారు రింజిమ్ సైకియా. తత్విక్ ఆయుర్వేద, వెల్నెస్ సెంటర్ ప్రారంభించి అనతికాలంలో పాపులర్ అయ్యారు. ఆమె ధైర్యం, కృషి, స్వయంశక్తి ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకంగా మారింది. ఆమె ఇన్సిరేషనల్ స్టోరీ ఇప్పుడు చూద్దాం.

కార్పొరేట్ జాబ్ వదిలి కంపెనీ స్థాపన

రింజిమ్ సైకియా ఐఐటీ ఢిల్లీలో డిజిటల్ మార్కెటింగ్‌లో డిప్లొమా పూర్తి చేశారు. ఆ తర్వాత హెచ్ఎస్‌బీసీ, వొడాఫోన్ వంటి సంస్థల్లో పనిచేశారు. మంచి జీతం ఉన్నప్పటికీ.. వ్యాపారం పెట్టాలనే ఆలోచనతో ఉద్యోగాన్ని వదులుకున్నారు. సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలనే ఉద్దేశంతో తత్విక్ ఆయుర్వేద అండ్ వెల్నెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించారు. కంపెనీ మొదలుపెట్టిన మొదట్లో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ.. ఓపిక, ఓర్పుతో కొనసాగించడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకుంది. ఆయుర్వేద, చర్మ




సంరక్షణ ఉత్పత్తులకు ఈ బ్రాండ్ ప్రసిద్ధి పొందింది. కేవలం ఆయుర్వేదాన్ని వ్యాపారంగానే కాకుండా మహిళా సాధికారితకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిపుతున్నారు. ఆమె కంపెనీలో 80 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారు. తన సంస్థ ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం బలంగా ఉంటుందని రింజిమ్ చెబుతున్నారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు

రింజిమ్ సైకియా కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. 2023లో కేంద్ర మీడీజు మంత్రి దేశంలో టాప్ 12 వర్ధమాన మహిళా వ్యవస్థాపకులలో ఒకరిగా ఆమెను గుర్తించారు. ఈ గౌరవం ఆమె కృషికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఆర్థిక స్వేచ్ఛ కేవలం డబ్బులు సంపాదించడం ద్వారా రాదని, సొంత నిర్ణయాలను అమలు చేసి సక్సెస్ సాధించడం ద్వారా వస్తుందని రింజిమ్ సక్సెస్ స్టోరీ ద్వారా మనం తెలుసుకోవచ్చు. దృఢమైన సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని ఆమె నేటి యువత తరానికి చేసి చూపించింది. తమ కలలను సాకారం చేసుకోవాలనుకునే యువతకు రింజిమ్ ప్రయాణం ఒక ప్రేరణ అని చెప్పుకోవచ్చు.

పెట్టుబడిదారులకు అవగాహన

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఒకేసారి ఫీజ ప్రక్రియ అవసరం. ఇది రిజిస్టర్డ్ మ్యూచువల్ ఫండ్ కంపెనీలతో మాత్రమే చేయాలి. వీటి వివరాలు SEBI వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. పెట్టుబడిదారులు ఏవైనా ఫిర్యాదుల కోసం నేరుగా ఆవిజిని సంప్రదించవచ్చు లేదా SCORES పోర్టల్‌లో ఫిర్యాదు దాఖలు చేయవచ్చు. పరిష్కారం సంతృప్తికరంగా లేకుంటే, స్మార్ట్ ODR పోర్టల్‌ని ఉపయోగించవచ్చు.

HDFC AMC గురించి

HDFC అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ భారతదేశంలోని అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ కంపెనీలలో ఒకటి. ఇది 1999లో స్థాపించబడగా.. SEBI ఆమోదం పొందిన తర్వాత 2000లో కార్యకలాపాలను ప్రారంభించింది. ఇది ఈక్విటీ, స్థిర ఆదాయం, ఇతర పెట్టుబడి ఎంపికలను నిర్వహిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక శాఖల బ్యాంకులు, స్వతంత్ర ఆర్థిక సలహాదారులు, జాతీయ పంపిణీదారుల ద్వారా సేవలను అందిస్తుంది.

# ప్రభుత్వాలు మత చాంధస్సవాదాన్ని అరికట్టే చర్యలు చేపట్టాలి

**బలబద్రపురంలో ఘనంగా ముగిసిన సత్యవాక్య పండుగలు - తెలుగు రాష్ట్రాలలో పేరుగాంచిన ప్రముఖ దైవవజనుల వర్తమానాలు**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ముస్లిం వక్త షఫీ, విజయ్ ప్రసాద్ రెడ్డిల చర్చ**
**సర్వమత సామరస్యం పాటించాలని సంఘాలకు హితవు**

**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో దైవభక్తిని నేర్పించే ప్రభోధకులు మత చాంధస్స వాదాన్ని కాక సర్వమత సామరస్యం కలిగించే విధంగా వ్యవహరించాలని, ఎదుటివారి తల్లిదండ్రులను దూషించినట్లు మాత్రాన తమ తల్లిదండ్రులు గొప్పవారిగా ఎంచబడరని, వారిలోనే గొప్ప లక్షణాలను సమాజానికి చూపించినప్పుడే వారు విలువ తెలుస్తుందని అలాగే ఎదుటి మతాన్ని దూషించడం ద్వారా తమ మతాన్ని ఎదుటివారిలో రుద్దడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వాత్సల్య ఐఫర్ గాడ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ ఎస్. విజయ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో గల ఎమ్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో బ్రదర్ విజయ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జనవరి 12 నుండి 17వ తేదీ వరకు ఆరు రోజుల పాటు సంక్రాంతి సెలవులలో సత్య వాక్య పండుగలు పేరున క్రైస్తవ మహాసభలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలో పేరెన్నికగన్న దైవజనులు, ప్రముఖ వర్తమానికులు జాన్ వెస్లీ, మాజీ సినీ నటులు రాజా, పాల్సన్, మాథ్యూస్, రవికుమార్, సిస్టర్ క్రాంతికళ, సిస్టర్ వినూత్న విజయ ప్రసాద్ రెడ్డి లు ముఖ్య వర్తమానికులుగా హాజరై తమ సందేశాలను వినిపించారు. కార్యక్రమం లో అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా గురువారం పాల్గొని సమాజంలో అత్యధికంగా అనుసరిస్తున్న వ్యక్తులలో ఏసుక్రీస్తు, వివేకానంద, ఆదిశంకరాచార్యులు వంటి వారు ఉన్నారని వారందరికంటే ఎక్కువ మంది క్రీస్తును అనుసరించారని వివరించారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో క్రీస్తును అనుసరించేవారు ఉన్నారని అలాంటి క్రీస్తు బోధలు సమాజానికి చేరువ చేస్తున్న విజయ్ ప్రసాద్ రెడ్డి సేవలు క్రైస్తవ్యానికి అవసరమని కొనియాడారు. అనంతరం శాసనసభ్యులుగా రామకృష్ణారెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి అనపర్తి లో జన్మభూమి ట్రైన్ హాల్టు ఏర్పాటు చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తరలిరావడానికి ఎంతో సహకరించారని తెలియచేస్తూ కార్యక్రమ నిర్వాహకులు విజయ్ ప్రసాద్ రెడ్డి శాసన సభ్యులు నల్లమిల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రత్యేక ఆకర్షణగా ఐదవ రోజు ప్రముఖ ముస్లిం వక్త, మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీతో కలిసి విజయ్ ప్రసాద్ రెడ్డి మానవత్వమా, మతోన్మాదమా అనే అంశంపై శుక్రవారం జరిగిన చర్చ అనేకులను ఆలోచింపజేసింది. ఈ చర్చ వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమవగా, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పలు మతోన్మాద కార్యక్రమాలు వాటి నిర్మూలనకు ప్రభుత్వాలు చేపట్టాల్సిన ఆలోచనలపై చర్చించారు. ఈ కార్యక్రమం వేదికగా ప్రభుత్వాలు మత ఛాందసవాదం పై నిర్ణయాలు తీసుకోవాలని పలు గ్రంధాలలోని విషయాలను చర్చిస్తూ ప్రజలకు వివరించారు. అనంతరం విజయ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో దైవభక్తి ని నేర్పించే ప్రభోధకులు మత చాంధస్స వాదాన్ని కాక సర్వమత సామరస్యం కలిగించే విధంగా వ్యవహరించాలని, ఎదుటివారి తల్లిదండ్రులను దూషించినట్లు మాత్రాన తమ తల్లిదండ్రులు గొప్పవారిగా ఎంచబడరని, వారిలోనే గొప్ప లక్షణాలను సమాజానికి చూపించినప్పుడే వారు విలువ తెలుస్తుందని అలాగే ఎదుటి మతాన్ని దూషించడం ద్వారా తమ మతాన్ని ఎదుటివారిలో రుద్దడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మతకల్లోలాలకు లేక మత ఛాందస విధానాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి చర్యలు తీసుకురావడంలో ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ ,ఇంటిలిజెన్స్ విభాగాలు పనిచేయాలని సభాముఖంగా కోరారు. సందర్భంగా కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 6 రోజుల సభలకు అనేకులు స్వచ్ఛందంగా సహకరించారని, మార్గ సుధీర ప్రాంతాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి అనేకులు కార్యక్రమాలకు తరలివచ్చారని వారందరికీ ఉచిత భోజన వసతి సదుపాయాలను కల్పించి సోమవారం నుండి శనివారం వరకు కార్యక్రమాలు నిర్వహించామని సుమారుగా 9 సంవత్సరాల నుండి తమ వాత్సల్య ఐఫర్ గాడ్ మినిస్ట్రీస్ ద్వారా ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక యువకులు, చిన్నారులతో సిస్టర్ కాంతికళ చేపట్టిన బైబిల్ కార్యక్రమాలు, డ్రగ్స్ వలన ఏర్పడే నష్టాలు, సమాజంలో మిషనరీల పాత్ర వంటి కొన్ని విషయాలపై చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక దైవజనులు సమీప ప్రాంత ప్రజలు, క్రైస్తవ విశ్వాసులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





గత తొమ్మిది సంవత్సరాలుగా నేను సుధూర ప్రాంతాలనుండి వస్తున్న విశ్వాసులకు పరిచర్యలలో పాల్గొంటున్నాను. నాతోపాటు ఎంతోమంది ఈ సభలలో పరిచర్యలో పాల్గొంటారు. మేమంతా వివిధ విభాగాలుగా విభాగింపబడి పరిచర్య చేస్తాము. ఇక్కడ అందరితో కలిసి వాక్యాన్ని వినడం వచ్చిన వారికి ఆతిధ్యమివ్వడం చాలా సంతోషంగా ఉంటుంది. ఇక్కడ నుండి వెళ్ళే సమయంలో ఒకరినొకరు విడనాడడం బాధగా ఉంటుంది.

**బి.నాగేశ్వరరావు**
**ఐఫర్ గాడ్ సంఘ విశ్వాసి, రామవరం**

**కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ విశ్వాసులు**





**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మహమ్మద్ షఫీ, విజయ్ ప్రసాద్ రెడ్డి లు**



మేము అనంతపురం జిల్లా, హిందూపూర్ నుండి వచ్చాము. ఇక్కడ జరుగు తున్న వాక్య కార్యక్రమాల ద్వారా చాలా బలపరచ బడ్డాము. దూర ప్రాంతాల నుండి వచ్చిన వారిపట్ల సహోదరులు, విశ్వాసులు చూపించే ప్రేమ, ఆత్మీయత మరువలేనిది. ఈ కార్యక్రమం ద్వారా ఒక మంచి వ్యక్తిత్వాన్ని సంపాదించుకోగలుగుతున్నాము. ఇక్కడికి రావడం సంతోషం గా ఉంది.

**జె. శేఖర్, రాణి దంపతులు**
**క్రైస్తవ విశ్వాసులు, హిందూపూర్**

# ఒక్కో కోడి ధర రూ.8 వేలు.. కొనేందుకు జనం బారులు.. ఎందుకంటే..?

సంక్రాంతి సందర్భంగా ఏపీలో ఇంకా పలుచోట్ల కోడి పందేలు జరుగుతూనే ఉన్నాయి. ఇక పలు జిల్లాల్లో పండుగ శోభ సంతరించుకునే ఉంది. అయితే పందెంలో ఓడిపోయిన కోళ్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇవి భారీ ధరకు విక్రయిస్తున్నారు. ఒక్కో కోడి ఎంత పలుకుతుందో తెలుసా..? సంక్రాంతి పండుగ అంటేనే ఆంధ్రా.. ఆంధ్రా అంటేనే సంక్రాంతి పండుగ అనేది అందరికీ తెలిసిందే. ఏపీలో సంక్రాంతి పండగ అంతలా పాపులర్ అయింది. అత్యంత గ్రాండ్‌గా ఏపీలో సంక్రాంతి సంబురాలు ఊరువాడా జరుగుతూ ఉంటాయి. ఎక్కడెక్కడో నివసించేవారు ఈ పండక్కి తప్పనిసరిగా తమ సొంతూళ్లకి చేరుకుంటారు. ఇక పిల్లలు పంతుగులు ఎగురువేయడం, మహిళలు రకరకరాల రంగవల్లులతో అలంకరణలు, కొత్త అల్లుళ్లతో సందడి అటు ఉంచితే.. సంక్రాంతి అంటే అందరికీ గుర్తొచ్చేది కోడి పందేలే.. ప్రత్యేక బరులు ఏర్పాటు చేసి ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో కోడి పందేలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది. ఎప్పటిలాగే ఈ సారి కూడా ఏపీలో పండక్కి కోడి పందేలు జోరుగా సాగాయి. రూ.కోట్లల్లో చేతులు మారాయి.

**ధర ఎంతంటే..?**



అయితే పందెంలో ఓడిపోయిన కోడిని ఏం చేస్తారనే అనుమానం చాలామందికి ఉంటుంది. పందెంలో ఓడిపోయిన కోడి పుంజును గెలిచిన విజేతకు దక్కుతుంది. దీంతో గెలిచినవారు ఓడిపోయిన కోడిపుంజును విక్రయించడం లేదా బంధువులు, స్నేహితులకు పంచడం లాంటివి చేస్తూ ఉంటారు. పందెం కోళ్లకు బాదం, పిస్తా లాంటివి వేసి పెంచుతారు. దీంతో వాటి మాంసం మరింత రుచికరంగా ఉంటుంది. దీని వల్ల ఓడిపోయిన కోడి మాంసానికి ఫుల్ డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం పందెంలో ఓడిపోయిన కోళ్లు రూ.6 వేల నుంచి రూ.8 వరకు పలుకుతున్నాయి. ఇక వీటి కేజీ చికెన్ రూ.2 వేల వరకు ఉంటుంది. ధర ఎక్కువగా ఉన్నా రుచి కోసం వీటిని కొనుగోలు చేసేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారు.

**కొత్త అల్లుళ్ల కోసం..**

ఓడిపోయిన కోళ్లను బరుల వద్దే విక్రయిస్తున్నారు. దీంతో ఆసక్తి ఉన్నవారు కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్తున్నారు. పందెం కోళ్లకు బాదం, పిస్తాతో పాటు చికెన్, గుడ్లు, మటన్ కీమా వంటి అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అందించి పెంచుతారు. దీని వల్ల వీటి మాంసం కూడా అత్యంత రుచికరంగా ఉంటుంది. దీంతో వీటిని కొనుగోలు చేసేందుకు పోటీ పడున్నారు. ఇక సంక్రాంతికి ఇంటికొచ్చే కొత్త అల్లుళ్లకు కూడా ఇలాంటి మాంసాన్ని వడ్డిస్తారు.

### సంక్రాంతికి ఇంటికెళ్లి తిరిగొచ్చేవారికి

# వాతావరణశాఖ వార్నింగ్..

## ఈ సమయంలో ప్రయాణాలు డేంజర్.. అసలు బయటకు రావొద్దు..



సంక్రాంతికి ఇంటికొచ్చి తిరిగి వెళ్లేవారికి వాతావరణశాఖ కీలక సూచనలు చేసింది. ఉదయం వేళల్లో దట్టంగా పొగమంచు ఉంటుందని, ప్రయాణాలు చేయకపోవడమే మంచిదని సూచించింది. సోమవారం వరకు పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. ఈ మేరకు వాతావరణశాఖ కీలక సూచనలు చేసింది. ఏపీ ప్రజలకు వాతావరణశాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. ఏపీలో పొగ మంచుపై ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం వరకు పొగమంచు విపరీతంగా ఉండే అవకాశమందని, సాధారణ రోజుల్లో కంటే ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ముఖ్యంగా పొగమంచు వల్ల రహదారులు అసలు కనిపించవని, దీంతో వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. పండక్కి తిరుగు ప్రమాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ కీలక సూచనలు జారీ చేసింది. చాలా చోట్ల దట్టంగా పొగ మంచు ఉంటుందని తెలిపింది.

**ఉదయం 8 గంటల వరకు పొగమంచు**

విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి నాగభూషణం అందించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో చాలా చోట్ల పొగ మంచు తీవ్రత కొనసాగుతోందని, రాత్రి నుంచి తెల్లవారుజాము ఉదయం 8 గంటల వరకు పొగ మంచు తీవ్రత ఉంటుందని వెల్లడించారు. సోమవారం వరకు కొన్ని జిల్లాల్లో దట్టంగా పొగ మంచు కురుస్తుందని తెలిపారు. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, ఈస్ట్ గోదావరి, అల్లూరి జిల్లా, వెస్ట్ గోదావరి, కృష్ణ, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పొగ మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. ఇక సోమవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి జిల్లా, ఈస్ట్ గోదావరి, ఏలూరు జిల్లాల్లో దట్టంగా పొగ మంచు కురుస్తుందని పేర్కొన్నారు.

**ప్రయాణాలు చేసేవారికి జాగ్రత్తలు**

తెల్లవారుజాము నుంచి ఎనిమిది గంటల వరకు పొగ మంచు తీవ్రత ఉంటుంది, ఆయా జిల్లాల్లో విజిబులిటీ సరిగా ఉండదని విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో విజిబిలిటీ 300 మీటర్లకు పడిపోతుందని, రోడ్డు మార్గంలో ప్రయాణించే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వేగాన్ని నియంత్రించుకోవాలని, వాహనా లకు ఫాగ్ లైట్స్ వేసుకొని ప్రయాణిం చాలని తెలిపింది. అత్యవసరం అయితే తప్ప తెల్లవారుజామున బయలుదేరకపో తేనే మంచిదని, 8 గంటల తర్వాత విజిబిలిటీ క్రమంగా పెరుగుతుందంది. వాహనదారులు పొగ మంచు సూచనల ఆధారంగా సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని వాతావరణ శాఖ సూచించింది.

# ఇది కదా అసలైన పండుగంటే..

## ఆ ఊరిలో గోమాత అలంకరణ పోటీలు!



మహాలక్ష్మి అమ్మవారి స్వరూపమైన గోమాతను కనుమ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తించే కార్యక్రమం అనకాపల్లి జిల్లాలో జరిగింది. కనుమ పండుగ సందర్భంగా మునగపాకలో ఉత్సాహంగా గోమాతల అలంకరణ, ఆరోగ్య పోటీలు నిర్వహించారు. ఎవరైతే తమ గోమాతకు దాని బాగోగులను చూసుకుంటూ ఆరోగ్యకరంగా..

సంక్రాంతికి కోళ్ల పందేలు.. ఎడ్ల పోటీలు.. గుర్రం పోటీలు.. కామన్. కానీ పశువుల సహకారంతో రైతులు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో చేసుకునే పండగ సంక్రాంతికి ఆ పాడి పశువులను ఎంతవరకు గుర్తుంచుకుంటున్నాం. మహాలక్ష్మి అమ్మవారి స్వరూపమైన గోమాతను పండుగ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తించే కార్యక్రమం అనకాపల్లి జిల్లాలో జరిగింది. కనుమ పండుగ సందర్భంగా మునగపాకలో ఉత్సాహంగా గోమాతల అలంకరణ, ఆరోగ్య పోటీలు నిర్వహించారు. ఎవరైతే తమ గోమాతకు దాని బాగోగులను చూసుకుంటూ ఆరోగ్యకరంగా పెంచుతూ.. పండుగ పూట ప్రత్యేకంగా అలంకరణ చేస్తారో.. వారికి నగదు బహుమతులు అందించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జరిగిన.. ఈ గోమాతల అలంకరణ ఆరోగ్య పోటీల్లో పాల్గొనేందుకు వేర్వేరు జాతుల గోవులను తీసుకువచ్చారు పాడి రైతులు. దేశీ, పుంగనూరు, పూటీస్, జెర్సీసహా పోటీల్లో 56 గోవులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. పోటీల నిర్వహణ కాదు.. తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో గోమాతలు పెంచేలా అవగాహన కల్పించారు నిర్వాహకులు. ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించి క్యాష్ ప్రైస్ అందించారు. ఫస్ట్ ప్రైజ్ రూ.50 వేల నగదు, సెకండ్ ప్రైస్ రూ.40వేలు థర్డ్ ప్రైస్ రూ.30వేలు బహుమతి అందించారు. కార్యక్రమానికి ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్ కుమార్ హాజరయ్యారు. పశువుల నుండి పాలు పితికి, దుక్కులు దున్ని అవసరానికి వాటిని వినియోగించడమే కాకుండా వాటికి ఎప్పటికప్పుడు మంచి ఆహారం అందిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకుంటూ పశువులను పెంచాలని రైతులకు శ్రద్ధ కలిగేలా ఈ పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందిస్తున్నమన్నారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. రాష్ట్రంలో తొలి సారిగా ఇటువంటి పోటీలు మునగపాక లోనే నిర్వహించారు. వచ్చే ఏడాది మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ గోవుల పోటీలను చూసేందుకు భారీగా పాడి రైతులతోపాటు జనం కూడా తరలివచ్చారు.

క్రీడా వాయిస్

# ఓవర్ యాక్షన్ చేస్తే ఊరుకుంటారా?

## వెక్కిరించబోయి వికెట్ పారేసుకున్న పాక్ క్రికెటర్



బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్ లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతున్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ రిపీట్ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# బంగ్లాదేశ్ బరితెగింపు..

## భారత్ మీద పగతో ఏకంగా ఐసీసీ అధికారికే వీసా నిరాకరణ?



క్రికెట్ మైదానంలో భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య పోరు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ హీట్ గ్రౌండ్ దాటి బోర్డుల మధ్యకు, ప్రభుత్వాల మధ్యకు చేరింది. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య వివాదం ముదురుతోంది. క్రికెట్ మైదానంలో భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య పోరు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ హీట్ గ్రౌండ్ దాటి బోర్డుల మధ్యకు, ప్రభుత్వాల మధ్యకు చేరింది. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య వివాదం ముదురుతోంది. తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఒక వార్త క్రీడా ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేస్తోంది. భారత్‌పై కోపంతో బంగ్లాదేశ్ ఏకంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఉన్నతాధికారికే షాక్ ఇచ్చిందని ప్రచారం జరుగుతోంది. ఈ వివాదానికి బీజం ఐపీఎల్ 2026 సీజన్ నుంచి పడింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, అక్కడి స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించాలని బీసీసీఐ నిర్ణయించింది. దీనిని అవమానంగా భావించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, అక్కడి ప్రభుత్వం భారత్‌పై ప్రతీకారం తీర్చుకునే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు తమ జట్టును పంపేది లేదని బంగ్లాదేశ్ భీష్మించుకు కూర్చుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఐసీసీ రంగంలోకి దిగినా ఫలితం లేకుండా పోతోంది. అసలు గొడవ ఎక్కడ వచ్చిందంటే.. ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి ఐసీసీ ఒక బృందాన్ని బంగ్లాదేశ్‌కు పంపాలని నిర్ణయించింది. అయితే ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తాకు వీసా ఇచ్చేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం నిరాకరించిందని సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. సంజోగ్ గుప్తా భారత పౌరుడు కావడమే దీనికి ప్రధాన కారణమని నెటిజన్లు వాదిస్తున్నారు. ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి పంపేసినందుకు, బదులుగా ఐసీసీలోని భారత అధికారిని తమ దేశంలోకి రానివ్వకుండా బంగ్లాదేశ్ అడ్డుకుందని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఐసీసీ గానీ, బంగ్లాదేశ్ ప్రభుత్వం గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు భారత్‌లో జరగాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా బంగ్లాదేశ్ సతాయిస్తోంది. ఐసీసీ ప్రతినిధులు బంగ్లాదేశ్ బోర్డుతో చర్చలు జరిపి, భారత గడ్డపై కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండితనం వీడకపోతే, ఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. క్రికెట్ బోర్డుల మధ్య రాజకీయాలు చొప్పించడం క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి ఈ వీసా వివాదం ఎంతవరకు వెళ్తుందో చూడాలి.

# టీమిండియా 5 ఏళ్ల రికార్డు మటాష్ అవుతుందా..?

## కివీస్ దూకుడుకు భారత్ దగ్గర సమాధానం ఉందా?



భారత జట్టుకు తన సొంత గడ్డపై తిరుగులేని రికార్డు ఉంది. మార్చి 2019 తర్వాత ఇప్పటివరకు టీమిండియా స్వదేశంలో ఒక్క వన్డే సిరీస్ కూడా ఓడిపోలేదు. అప్పట్లో ఆస్ట్రేలియాపై తలపడినప్పుడు మాత్రమే సిరీస్ కోల్పోయింది. అయితే ఇప్పుడు ఆ ఐదేళ్ల నాటి అజేయ రికార్డుకు ముప్పు పొంచి ఉంది. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. రేపు (ఆదివారం, జనవరి 18) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరగబోయే మూడో వన్డే ఇరు జట్లకు చావో రేవో లాంటిది. వడోదరలో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమిండియా గెలవగా, రాజ్‌కోట్‌లో జరిగిన రెండో వన్డేలో కివీస్ పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. దీంతో రేపటి మ్యాచ్‌లో గెలిచిన వారే సిరీస్ విజేతలుగా నిలుస్తారు. మరి టీమిండియా తన కోటను కాపాడుకుంటుందా? లేక న్యూజిలాండ్ చరిత్ర సృష్టిస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది. భారత జట్టుకు తన సొంత గడ్డపై తిరుగులేని రికార్డు ఉంది. మార్చి 2019 తర్వాత ఇప్పటివరకు టీమిండియా స్వదేశంలో ఒక్క వన్డే సిరీస్ కూడా ఓడిపోలేదు. అప్పట్లో ఆస్ట్రేలియాపై తలపడినప్పుడు మాత్రమే సిరీస్ కోల్పోయింది. అయితే ఇప్పుడు ఆ ఐదేళ్ల నాటి అజేయ రికార్డుకు ముప్పు పొంచి ఉంది. అటు న్యూజిలాండ్ జట్టుకు కూడా ఇది చారిత్రాత్మక అవకాశం. 1989 నుంచి కివీస్ జట్టు భారత్‌లో పర్యటిస్తున్నప్పటికీ, ఇక్కడ ఒక్క వన్డే సిరీస్ కూడా గెలవలేదు. ఒకవేళ రేపు గెలిస్తే, కివీస్ కెప్టెన్, జట్టు చరిత్ర పుటల్లోకి ఎక్కుతారు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇది అగ్నిపరీక్ష. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు కొన్ని చేదు జ్ఞాపకాలను చవిచూసింది. శ్రీలంకలో వన్డే సిరీస్ ఓడిపోవడం, స్వదేశంలో టెస్టు మ్యాచ్‌ల్లో పరాజయం పాలవ్వడం వంటివి గంభీర్ నాయకత్వంపై విమర్శలకు తావిచ్చాయి. రేపు గనుక సిరీస్ చేజారితే, గంభీర్ ఖాతాలో మరో అవాంఛిత రికార్డు చేరుతుంది. కాబట్టి కోచ్‌గా ఆయన రేపటి మ్యాచ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు. రెండో వన్డేలో భారత్ ఓటమికి ప్రధాన కారణం న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ సెంచరీ మాత్రమే కాదు, మధ్య ఓవర్లలో భారత స్పిన్నర్లను కివీస్ సమర్థవంతంగా ఎదుర్కోవడం. ముఖ్యంగా భారత బ్యాటర్లు కూడా స్పిన్ బౌలింగ్‌లో తడబడుతున్నారు. స్ట్రైక్ రొటేట్ చేయడంలో విఫలమవుతూ అనవసర ఒత్తిడికి గురవుతున్నారు. ఇండోర్ స్టేడియం బౌండరీలు చాలా చిన్నవి. ఇక్కడ బౌలర్లకు సహాయం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి బ్యాటర్లు రెచ్చిపోవడం ఖాయం. ఇలాంటి పరిస్థితుల్లో స్పిన్నర్ల పాత్రే కీలకం కానుంది. భారత బ్యాటింగ్ లైనప్ చాలా పటిష్టంగా ఉన్నప్పటికీ, ఫీల్డింగ్, బౌలింగ్‌లో చిన్న తప్పులు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది. చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.

# బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డులో మాఫియా దందా?

## సీనియర్ ప్లేయరును చంపేస్తామని బెదిరింపులు



బంగ్లాదేశ్ క్రికెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఒక ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ బోర్డు తీరుకు వ్యతిరేకంగా గళం విప్పిన సీనియర్ క్రికెటర్ మహ్మద్ మిథున్‌కు ఏకంగా ప్రాణహాని తలపెడుతూ బెదిరింపులు రావడం ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచంలో సంచలనం రేపుతోంది. బంగ్లాదేశ్ క్రికెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఒక ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ బోర్డు తీరుకు వ్యతిరేకంగా గళం విప్పిన సీనియర్ క్రికెటర్ మహ్మద్ మిథున్‌కు ఏకంగా ప్రాణహాని తలపెడుతూ బెదిరింపులు రావడం ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచంలో సంచలనం రేపుతోంది. కేవలం ఆటగాళ్ల హక్కుల గురించి మాట్లాడినందుకు ఒక క్రికెటర్‌ను ఇలా వేధించడం ఆ దేశ క్రికెట్ బోర్డులోని అంతర్గత విభేదాలకు అద్దం పడుతోంది. బంగ్లాదేశ్ క్రికెటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఉన్న మహ్మద్ మిథున్, గత కొద్ది రోజులుగా బోర్డు అధికారుల అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే తనకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్ వాయిస్ నోట్స్ రూపంలో బెదిరింపులు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "నా జీవితంలో ఇలాంటి అనుభవం ఎప్పుడూ ఎదురుకాలేదు. నేను దేశానికి వ్యతిరేకంగా ఎప్పుడూ మాట్లాడలేదు, కేవలం ఆటగాళ్ల ప్రయోజనాల కోసమే పోరాడుతున్నాను. ఇప్పుడు గుర్తు తెలియని నంబర్ల నుండి కాల్స్ వస్తుంటే భయంతో లిఫ్ట్ చేయడం లేదు" అని మిథున్ వాపోయారు.అసలు గొడవ ఎక్కడ మొదలైందంటే? ఈ గొడవకు ప్రధాన కారణం బంగ్లాదేశ్ బోర్డు టాప్ అఫీషియల్ నజ్మల్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలే. ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్‌ను పంపేసిన విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య సయోధ్య కుదర్చాలని మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ కోరారు. దీనిపై మండిపడ్డ నజ్మల్ ఇస్లాం.. తమీమ్ ఇక్బాల్‌ను ఏకంగా భారత ఏజెంట్ అంటూ సంబోధించారు. ఒక దిగ్గజ క్రికెటర్‌ను అలా కించపరచడాన్ని సహించలేక మిథున్ నేతృత్వంలో క్రికెటర్లంతా కలిసి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను కూడా బహిష్కరించారు. ఈ నిరసనల కారణంగా పలు లీగ్ మ్యాచ్‌లు వాయిదా పడ్డాయి.

**బోర్డు సీరియస్.. దర్యాప్తుకు ఆదేశం**

క్రికెటర్ల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు దిద్దుబాటు చర్యలకు దిగింది. మిథున్‌కు వచ్చిన ప్రాణహాని బెదిరింపులపై బోర్డు సెక్యూరిటీ టీమ్ విచారణ జరుపుతుందని బీసీబీ డైరెక్టర్ ఇఫ్తికార్ తెలిపారు. అలాగే తమీమ్ ఇక్బాల్‌ను ఇండియన్ ఏజెంట్ అని విమర్శించిన అధికారి నజ్మల్ ఇస్లాం వ్యాఖ్యలపై కూడా బోర్డు సమీక్షిస్తోంది. బోర్డు ప్రెసిడెంట్ ఇప్పటికే ఆ సదరు అధికారితో మాట్లాడారని సమాచారం. ఏది ఏమైనా, రాజకీయాల కారణంగా బంగ్లాదేశ్ క్రికెట్ ఇప్పుడు రోడ్డున పడిందని అభిమానులు ఆవేదన చెందుతున్నారు.

# అగార్కర్ చేత అబద్ధం చెప్పించారా..?

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఒక సంచలన చర్చ నడుస్తోంది. టీమిండియాకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని అందించిన కెప్టెన్ రోహిత్ శర్మను అనూహ్యంగా ఆ పదవి నుంచి తొలగించడం పెను దుమారం రేపుతోంది. మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భారత క్రికెట్‌లో ఇప్పుడు ఒక సంచలన చర్చ నడుస్తోంది. టీమిండియాకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని అందించిన కెప్టెన్ రోహిత్ శర్మను అనూహ్యంగా ఆ పదవి నుంచి తొలగించడం పెను దుమారం రేపుతోంది. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ ఈ నిర్ణయాన్ని ప్రకటించినప్పటికీ, దీని వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ గెలిపించి, తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ముద్దాడిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తీసేయడం వెనుక పెద్ద కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని యువ రక్తాన్ని

**రోహిత్ తొలగింపు వెనుక గౌతమ్ గంభీర్ మాస్టర్ ప్లాన్ ఇదేనా..**



ప్రోత్సహించాలనే నెపంతో శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించారు. అయితే, అజిత్ అగార్కర్ లాంటి బలమైన వ్యక్తిత్వం ఉన్న లీడర్ కూడా గౌతమ్ గంభీర్ ఒత్తిడికి లోనయ్యారా? అనే ప్రశ్నను మనోజ్ తివారీ లేవనెత్తారు. "అగార్కర్ తనంతట తానుగా ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోలేడు, దీని వెనుక కోచ్ ఇన్‌పుట్స్ ఖచ్చితంగా ఉండి ఉంటాయి" అని తివారీ కుండబద్దలు కొట్టారు.రోహిత్ శర్మ వయస్సు 38 ఏళ్లు కావొచ్చు, కానీ అతని ఫిట్‌నెస్, ఫామ్ మాత్రం అద్భుతంగా ఉన్నాయి. మూడు డబుల్ సెంచరీలు బాదిన రికార్డు ఉన్న ఆటగాడిని, నిస్వార్థంగా ఆడే కెప్టెన్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. మనోజ్ తివారీ మాట్లాడుతూ.. "రోహిత్ లాంటి దిగ్గజానికి ఇది తీరని అవమానం. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్‌ను తొలగించడానికి ఎలాంటి క్రికెట్ లాజిక్ సరిపోదు. అసలు టీమిండియా ఆడే విధానం చూస్తుంటే నాకు వన్డేలు చూడాలనే ఆసక్తి కూడా పోయింది" అని తన ఆవేదన వ్యక్తం చేశారు. శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించడం భవిష్యత్తుకు మంచిదే కావొచ్చు, కానీ రోహిత్ శర్మ ఇంకా ఆడాలని కోరుకుంటున్నప్పుడు అతడిని బలవంతంగా పక్కన పెట్టడం క్రీడాకారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రోహిత్ తన బ్యాట్‌తో సమాధానం చెబుతున్నా, మేనేజ్‌మెంట్ మాత్రం వయస్సు కారణాన్ని సాకుగా చూపిస్తోందనే విమర్శలు వస్తున్నాయి. అశ్విన్ వంటి సీనియర్లు కూడా మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తుండటం టీమ్ ఇండియాలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

సినీ వాయిస్ CINEMA

# మాట నిలబెట్టుకుంటోన్న బండ్ల గణేష్..

## 19న మరో సాహసానికి శ్రీకారం



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత.. నటుడు బండ్ల గణేష్ మరోసారి వార్తల్లో నిలిచారు. తనదైన శైలిలో భక్తిని, రాజకీయ అభిమానాన్ని చాటుకుంటూ ఆయన ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. తన అభిమాన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోసం తాను మొక్కుకున్న మొక్కును తీర్చుకునేందుకు షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు 'మహా పాదయాత్ర' చేపట్టనున్నారు. టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేష్ మరో సంచలనానికి సిద్ధమయ్యారు. ఎప్పుడూ తన మనసులో ఉన్నది ఉన్నట్లు మాట్లాడే బండ్లన్న ఈసారి తన భక్తిని, కృతజ్ఞతను చాటుకునేందుకు కాలినడకన తిరుమలకు బయలుదేరుతున్నారు. తెలంగాణలోని తన స్వగ్రామమైన షాద్‌నగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల వరకు సుమారు వందల కిలోమీటర్ల మేర సాగే ఈ 'మహా పాదయాత్ర' రాజకీయ, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సమయంలో బండ్ల గణేష్ తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఆ సమయంలో ఆయన శ్రీవారిని వేడుకుంటూ "చంద్రబాబు నాయుడు గారు ఎలాంటి మచ్చ లేకుండా సురక్షితంగా బయటకు రావాలి. మళ్ళీ ఆయన ముఖ్యమంత్రి కావాలి" అని మనస్ఫూర్తిగా మొక్కుకున్నారట. ప్రస్తుత 2024 ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తన మొక్కు నెరవేరిందని ఆయన భావిస్తున్నారు. అందుకే ఇచ్చిన మాట ప్రకారం, భక్తి శ్రద్ధలతో ఈ సుదీర్ఘ పాదయాత్రను ప్రారంభించనున్నారు.

**జనవరి 19న ప్రారంభం**

ఈ మహా పాదయాత్ర జనవరి 19వ తేదీన ప్రారంభం కానుంది. షాద్‌నగర్‌లోని తన స్వగృహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఎత్తున భక్తులు అభిమానుల సమక్షంలో తిరుమల యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.

**భక్తికి.. రాజకీయానికి వారధిగా..**

సాధారణంగా సెలబ్రిటీలు చేసే పాదయాత్రలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉంటాయి. కానీ బండ్ల గణేష్ చేపట్టిన ఈ యాత్ర పూర్తిగా తన వ్యక్తిగత విశ్వాసానికి.. అభిమానానికి నిదర్శనమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. "నేను నమ్మిన దేవుడు శ్రీవారు.. నేను ఇష్టపడే నాయకుడు చంద్రబాబు.. ఈ ఇద్దరి కోసమే నా ఈ పవిత్ర యాత్ర" అని బండ్ల గణేష్ తన మనోగతాన్ని చాటారు. షాద్‌నగర్ నుంచి ఏడు కొండల వరకు సాగే ఈ ప్రయాణం శారీరకంగా కష్టతరమైనదే అయినా సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆయన నిరూపించబోతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో నెటిజన్లు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# వారెవ్వా..! ఐశ్వర్య రాజేష్

## క్యూట్ ఫొటోలకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే..



తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార. గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు.

# అప్పుడే ఓటీటీలోకి ఉపేంద్ర, శివన్నల బ్లాక్ బస్టర్ మూవీ..



## తెలుగులోనూ '45' స్ట్రీమింగ్.. ఎక్కడంటే?

కన్నడ స్టార్ హీరోలు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా '45. గతేడాది క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. తెలుగులోనూ ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల కన్నడ నాట విడుదలైన బిగ్గెస్ట్ మల్టీ స్టారర్ మూవీ 45. సూపర్ స్టార్స్ గా వెలుగొందుతోన్న శివ రాజ్‌కుమార్ , ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు. అర్జున్ జన్యా తెరకెక్కించిన ఈ మూవీ గతేడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విజువల్ వండర్‌గా, ఆసక్తికరమైన స్క్రీన్ ప్లేతో కూడిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లనే రాబట్టింది. తెలుగులో ఒక వారం (జనవరి 01)న ఆలస్యంగా విడుదలైనా 45 మూవీకి మంచి ఆదరణే వచ్చింది. హాలీవుడ్ సినిమాలను తలపించే యుద్ధ సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్సులు, వీఎఫ్ ఎక్స్ తదితర అంశాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. అయితే తెలుగులో పెద్దగా ప్రమోషన్స్ చేయకపోవడంతో ఈ మూవీ పెద్దగా ఆడియెన్స్ కు ఎక్కలేదు. థియేటర్లలో ఆడియెన్స్ ను ఆకట్టుకున్న ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ మల్టీస్టారర్ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా 45 మూవీ స్ట్రీమింగ్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. జనవరి 23 నుంచి ఈ కన్నడ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్టర్ ను విడుదల చేశారు మేకర్స్. ఒరిజినల్ వెర్షన్ తో పాటు తెలుగులోనూ ఈ మూవీ స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి సంయుక్తంగా భారీ బడ్జెట్ తో 45 సినిమాను నిర్మించారు. డాక్టర్ కె రవి వర్మ, జాలీ బాస్టియన్, డిఫరెంట్ డానీ, చేతన్ డిసౌజా వంటి ప్రముఖ ఫైట్ మాస్టర్లు ఈ సినిమాకు పనిచేశారు.అనిల్ కుమార్ మాటలు అందించగా, సత్య హెగ్డే కెమెరామెన్‌గా, కె.ఎం. ప్రకాష్ ఎడిటర్‌గా పని చేశారు. మరి థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయ్యారా? అయితే ఎంచెక్కా ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి.

# ధనుష్– మృణాళ్ ఠాకూర్‌ల పెళ్లి రూమర్లు..



స్టార్ హీరో, హీరోయిన్లు ధనుష్, మృణాల్ ఠాకూర్ ఫిబ్రవరి 14న పెళ్లి చేసుకోనున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తోంది. గత కొన్ని నెలలుగా వీరు డేటింగ్ లో ఉన్నారని, ఇప్పుడు పెళ్లితో ఏకమయ్యేందుకు రెడీ అయ్యారని రూమర్లు హల్ చల్ చేస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పెళ్లిపీటలెక్కనున్నట్లు గత రెండు రోజులుగా తెగ రూమర్లు వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ప్రేమలో ఉన్న వీరు ప్రేమికుల దినోత్సవం రోజు (ఫిబ్రవరి 14) న మూడు ముళ్ల బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెగ ప్రచారం జరుగుతోంది. అయితే తమ డేటింగ్, పెళ్లి విషయమై ఇటు ధనుష్ కానీ, అటు మృణాళ్ ఠాకూర్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కానీ గాసిప్‌లు మాత్రం జోరుగా వస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరి వివాహం జరుగుతుందని సోషల్ మీడియాలోనూ, మీడియాలోనూ తెగ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీరి ఏజ్ గ్యాప్ గురించి ఇప్పుడు నెట్టింట చర్చ జరుగుతోంది. మృణాల్ ఠాకూర్ 1992 ఆగస్టు 1, న జన్మించింది. ప్రస్తుతం ఆమెకు 33 సంవత్సరాలు. ఇక నటుడు ధనుష్ విషయానికి వస్తే.. 1983 జూలై 28, న జన్మించాడు. ఇప్పుడు ఆయనకు 42 సంవత్సరాలు. అంటే ధనుష్, మృణాల్ ఠాకూర్ మధ్య 9 సంవత్సరాల ఏజ్ గ్యాప్ ఉందని తెలుస్తోంది. మృణాల్ ఠాకూర్ చివరిగా 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమాలో నటించింది. ఆగస్టు 2025లో ఈ మూవీ విడుదలైంది. ఆ సినిమా ప్రీమియర్‌లో మృణాల్ ఠాకూర్, ధనుష్ కలిసి కనిపించారు. అక్కడి నుంచి వారి డేటింగ్ రూమర్లు మొదలయ్యాయి. ధనుష్ తో రిలేషన్ వ్యవహారంపై ఒక సందర్భంలో స్పందించిన మృణాళ్ 'మేము కేవలం స్నేహితులం' అని చెప్పుకొచ్చింది. ధనుష్ గతంలో ఐశ్వర్య రజనీకాంత్ ను వివాహం చేసుకున్నాడు. 2004లో వీరి వివాహం జరగ్గా, యాత్ర, లింగా అనే ఇద్దరు కుమారులు పుట్టారు. అయితే పెళ్లైన 20 సంవత్సరాల తర్వాత ధనుష్, ఐశ్వర్యల విడిపోయారు. 2024 లో వారు విడాకులు తీసుకున్నారు. ఇక మృణాల్ ఠాకూర్ టీవీ సీరియల్స్ ద్వారా ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమెకు సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. బాలీవుడ్ లోనే కాకుండా దక్షిణ చిత్రాలలో కూడా మృణాళ్ నటించింది. తెలుగులో ఆమె నటించిన సీతారామం, హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL